వైఎస్ఆర్-అన్నమయ్య వార్త

తెలుగు జాతీయ దినపత్రిక

మంగళవారం 31 డిసెంబర్ 2024

జనారణ్యంలోకి జింక

రామసముద్రం, డిసెంబర్ 30 ప్రభాతవార్త :

రామసముద్రం మండల కేంద్రంలోని దిగుపేటలో సోమవారం ఓ జింక వచ్చింది. జింకపై వీధికుక్కలు దాడి చేసేందుకు ప్రయత్నించాయి. వాటి భారిన పండకుండా జింక గంతులు వేస్తూ దొరక్కుండా తప్పించుకొంది. అక్కడా ఇక్కడా తిరుగుతుంటే స్థానికులు గమనించి అటవీశాఖ అధికారులకు సమాచారం అందించారు. అంతలోపే జింక పరుగులు తీసి సమీప అడ్డకొండ అటవీప్రాంతంలోకి వెళ్ళిపోయింది.

నదుల అనుసంధానంతో సీమ సస్యశ్యామలం

బిజెపి రాష్ట్ర కార్యదర్శి నాగోతు రమేష్ నాయుడు

అన్నమయ్య ప్రతినిధి ప్రభాతవార్త

గోదావరి కృష్ణా నదులు అనుసంధానంతో రాయలసీమ సస్యశ్యామలమవుతుందని రాష్ట్ర బిజెపి కార్యదర్శి నాగోతు రమేష్ నాయుడు తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ కూటమి సంకల్పంతో అమరావతి, పోలవరం, నదుల అనుసంధానం, తప్పక నిరవేరుతాయన్నారు. వలసలు ఆగిపోయి, ఉపాది అవకాశాలు పెరుగుతాయి అన్నారు. ఇప్పటికే రాయలసీమలో ఉద్యాన సాగు వేగవంతంగా జరుగుతున్నదన్నారు. ప్రపంచ ఎగుమతులుకు సీమలో రోడ్డు, విమానం, రైలు అనుసంధానము వుందని, నీటి సౌకర్యం లభిస్తే సీమ బ్రతుకులు మారతాయన్నారు. నదుల అనుసంధానం ఒక సంకల్పంతో చంద్రబాబు గారు ఆలోచించారని కొనియాడారు. కూటమి స్థిరంగా 10 సంవత్సరాలు అధికారంలో వుంటే సీమలో చివరి ఎకరాకూ నీళ్లు అందుతాయని, పారిశ్రామికంగా ఎదిగి ప్రజల జీవన ప్రమాణాలు మారిపోయి, ఆంధ్ర అభివృద్ధికి చిరునామా అవుతుందని రమేష్ నాయుడు తెలిపారు.

దివ్యాంగుల అభివృద్ధికి అంగవైకల్యం అడ్డు రాకూడదు

జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి చూపిన చొరవ అభినందనీయం.

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు పవన్ కళ్యాణ్

ఉపముఖ్యమంత్రి పెద్దమనసు వల్లనే కార్యక్రమాన్ని చేయగలిగాము

జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి

జిల్లాకు చెందిన ఇద్దరు విభిన్న ప్రతిభావంతులకు ఉచిత స్కూటర్లు పంపిణీ

రాయచోటి, డిసెంబర్ 30 ప్రభాతవార్త

దివ్యాంగుల అభివృద్ధికి అంగవైకల్యం అడ్డు రాకూడదని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి వర్యులు పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. సోమవారం సాయంత్రం రాయచోటి కలెక్టరేట్లోని పి జి ఆర్ ఎస్ హాల్లో అన్నమయ్య జిల్లాకు చెందిన ఇద్దరు విభిన్న ప్రతిభావంతులకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు పవన్ కళ్యాణ్, వర్చువల్ గా, జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి చేతులమీదుగా ఉచిత స్కూటర్లను పంపిణీ చేశారు. అన్నమయ్య జిల్లా, లక్కిరెడ్డిపల్లి మండలం కాపు పల్లి గ్రామానికి చెందిన కట్ట ఆదినారాయణ(40 సంవత్సరాల వయస్సు, అవివాహితుడు, కుటుంబం పై ఆధారపడి జీవనం సాగిస్తూ 90 శాతం వికలాంగత (ఆర్థోపెడికల్లి హ్యాండీక్యాప్డ్)), మరియు అన్నమయ్య జిల్లా, లక్కిరెడ్డిపల్లి మండలం వేములవాండ్ల పల్లి గ్రామానికి చెందిన కాల్వ చంద్రశేఖర్ (90 శాతం వికలాంగత (ఆర్థోపెడికల్లి హ్యాండీక్యాప్డ్)) లకు రెండు లక్షల రూపాయలతో కొన్న 02 రెట్రో ఫిటెడ్ మోటర్ స్కూటర్ల పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రివర్యులు మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి ఎంతో చొరవ చూపి తన సొంత బడ్జెట్ నుంచి రెండు లక్షల కేటాయించి వాహనాలను కొని లబ్ధిదారులకు అందజేయడం ఎంతో అభినందనీయమని కొనియాడారు. వివిధ్న ప్రతిభావంతులకు అందించిన ఈ స్కూటర్ల ద్వారా వారికి ఉపాధి అవకాశాలు పెరుగుతాయని, ఇది చాలా చిన్న ఉపశమనమే అయినప్పటికీ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆకాంక్షించారు. దివ్యాంగుల అభివృద్ధికి అంగవైకల్యం అడ్డు రాకుండా చేయడం ప్రభుత్వ లక్ష్యమని వారికి సమాజంలో మిగతా వారితో సమానంగా అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా పనిచేస్తామని పేర్కొన్నారు. 2018 లో జరిగిన ఒక కార్యక్రమంలో తాను 24 మంది ప్రతిభావంతులకు లక్ష రూపాయలు అందించిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. తనకు స్టీఫెన్ హాకింగ్, జోషి లాంటి విభిన్న ప్రతిభావంతులు ఎంతో స్ఫూర్తిని కలిగిస్తారని వారి నుంచి మనం ఎంతో నేర్చుకోవాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి మాట్లాడుతూ గౌరవ ఉప ముఖ్యమంత్రివర్యులు, తన పెద్ద మనసును చాటుకోవడం ద్వారానే ఇంత మంచి కార్యక్రమాన్ని చేయగలిగామని పేర్కొన్నారు. శనివారం రాయచోటి లోని స్టేట్ గెస్ట్ హౌస్ లో అన్నమయ్య జిల్లాకు చెందిన ఆదినారాయణ మరియు చంద్రశేఖర్ లు గౌరవ ఉప ఉపముఖ్యమంత్రివర్యులను కలిసిన సందర్భంగా ఆయన ఆదేశాల మేరకు రెండు లక్షల రూపాయలతో రెండు స్కూటర్లను కొనుగోలు చేసి లబ్ధిదారులకు అందించినట్లుగా పేర్కొన్నారు. ఇంత మంచి కార్యక్రమంలో తాను భాగస్వామిని అయినందుకు ఎంతో ఆనంద పడుతున్నానన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ ఉపముఖ్యమంత్రి మరియు జిల్లా కలెక్టర్ చేసిన మేలును ఎప్పటికీ మరిచిపోలేమని, వారికి జీవితాంతం రుణపడి ఉంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాయచోటి ఆర్డిఓ శ్రీనివాస్, విభిన్న ప్రతిభావంతుల శాఖ జిల్లా అధికారి కృష్ణ కిషోర్, వివిధ శాఖల జిల్లా అధికారులు, జనసేన పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నూతన రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి

విజయానంద్ మనోడే ...!!

రాజంపేట అర్బన్, డిసెంబర్ 30 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వ నూతన ప్రధాన కార్యదర్శిగా ఎంపిక చేస్తూ రాష్ట్రప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన కావేటి విజయానంద్ కడప జిల్లా వాసి. ప్రొద్దుటూరు నియోజకవర్గం రాజుపాలెం మండలం అయ్యవారిపల్లి గ్రామంలో ఆయన 18.11.1965 న జన్మించారు. విజయానంద్ తండ్రి కావేటి నరసింహులు పశుసంవర్ధక శాఖలో వైద్యాధికారిగా పని చేసే అసిస్టెంట్ డైరెక్టర్గా పదవి విరమణ చేశారు. చాలా కాలం పాటు ప్రొద్దుటూరులో నివాసమున్నారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో జన్మభూమి కార్యక్రమం సందర్భంగా గ్రామంలో రోడ్లు వేయడంలో విజయానంద్ జన్మభూమికి సేవ చేశారు. స్వగ్రామంలో బస్సు షెల్టర్ కూడా కట్టించారు.1992 ఐఏఎస్ బాచ్ చెందిన విజయానంద్ మెకానికల్ ఇంజనీర్గా పోస్ట్ గ్రాడ్యుయేషన్ పూర్తి చేశారు. 1992 ఐపీఎస్ బ్యాచ్ కు చెందిన విజయానంద్ 11.10.1992న ఆదిలాబాద్ జిల్లాలో అసిస్టెంట్ కలెక్టర్ తొలి పోస్టింగ్ నిర్వహించారు. అనంతరం రంగారెడ్డి జిల్లా జాయింట్ కలెక్టర్ గా1998.2002 మధ్య పని చేశారు. ఆ తర్వాత శ్రీకాకుళం, నల్గొండ జిల్లాల కలెక్టర్ గా పనిచేశారు. 2009.2012 మధ్యఏపీ ట్రాన్స్కో, జెన్కో ఎండీగా సుదీర్ఘకాలం పాటు కొనసాగారు. ఏపీ జెన్కోలో పలు సంస్కరణలు చేపట్టారు.fapcci ఎక్సెలెన్స్ అవార్డు పొందారు. పవర్ కార్పొరేషన్ ఎండిగా సీఈఓగా పనిచేసి ఉత్తమ సీఈఓ అవార్డు పొందారు. 2019,2020లో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి (సీఈఓ)గానూ పనిచేశారు. ఆ తర్వాత ఇందన శాఖ ప్రత్యేక కార్యదర్శిగా పనిచేశారు. 2025 నవంబరు 30తో విజయానంద్ పదవీ కాలం ముగుస్తుంది. అందుకే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విజయానంద్ తో పాటు ఆయన పదవి కాలం ముగిసిన తర్వాత సిఎస్ గా పనిచేయాల్సి ఉన్న సాయిప్రసాద్ ఇద్దరు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. కడప బిడ్డగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా విజయానంద్ ఎలా తన సంస్కరణలు రాష్ట్రంలో చేపడతారో వేచి చూడాల్సి వుంది. నేడు ఆయన సీఎస్ గా బాధ్యతలు స్వీకరించనున్న నేపథ్యంలో కడప జిల్లా ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా ఆయన స్వగ్రామం అయ్యవారిపల్లెలో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయ.

నత్త నడకన రహదారి విస్తరణ పనులు

కల్వర్టులు, సిమెంట్ రోడ్లు కూడా పూర్తికాని వైనం..... నరకయాతన పడుతున్న ప్రయాణికులు.

చిట్వేలి, డిసెంబర్ 30, ప్రభాతవార్త:

చిట్వేలి నుంచి రైల్వేకోడూరు కి దూరం 26 కిలోమీటర్లు. పలుచోట్ల గతంలో జరిగిన రహదారి విస్తరణ పనులు మినహాయిస్తే 20 కిలోమీటర్ల లోపే ఇబ్బందికరంగా ఉంది. గత వైసిపి ప్రభుత్వం చివర దశలో 34 కోట్ల వ్యయంతో 15 కిలోమీటర్ల రహదారి విస్తరణ పనులను 2024 మార్చి లో ప్రారంభించారు. ఎన్నికల సమయం లోపలే రహదారి పనులు పూర్తి చేస్తామని ప్రజా ప్రతినిధులు చేసిన ప్రకటనలు ఫలించలేదు. కాగా ప్రభుత్వ మార్పుతో ఎమ్మెల్యే అరవ శ్రీధర్, టిడిపి బాధ్యులు రూపానంద రెడ్డి తిరిగి పనులను ప్రారంభించారు. ఇసుక ఇక్కట్లతో కొద్ది నెలలు పనులు ఆపినప్పటికీ ప్రస్తుతం ఇసుక ఇబ్బంది తీరిపోయింది. కాగా 15 కిలోమీటర్ల మేర రోడ్డు విస్తరణ పనులు నత్త నడకన నడుస్తున్నాయన్న విమర్శలు గుప్పుమంటున్నాయి. ఈ 9 నెలల వ్యవధిలో సిమెంట్ రోడ్లు, కల్వర్టులను కూడా పూర్తి చేయకుండా ప్రయాణికులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తూ నరకయాతనకు గురి చేస్తున్నారన్న వాదనలు లేకపోలేదు. 18 నెలల వ్యవధిలోపల ఈ పనులను పూర్తి చేయవలసి ఉన్నప్పటికీ కేవలం ఒకటి రెండు జెసిబి యంత్రాలతో విస్తరణ పనులు చేపట్టడం ఏమిటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.గుత్తేదారునికి స్థానిక ప్రజా ప్రతినిధులకు సమన్వయం లోపమా లేక చేసిన పనులకు ప్రభుత్వం నుంచి నిధులు చేకూరకపోవడంతో జాప్యం జరుగుతుందా అన్న మాటలు వినబడుతున్నాయి. ప్రతినిత్యం వ్యాపార, వ్యవసాయ,ఉద్యోగ, విద్య, విదేశాల, ఆరోగ్య సంబంధిత విషయాలపై వేలాదిమంది ప్రయాణించే ఈ రహదారి విస్తరణ పనులను త్వరితగతిన పూర్తిచేసి ప్రమాదాలను నివారించి ప్రయాణికులకు మేలు చేయాలని ప్రజా ప్రతినిధులను, అధికారులను ప్రజలు మొరపెట్టుకుంటున్నారు.

సంజీవని మల్టిస్పెషాలిటీ హాస్పిటల్

అనుమతులపై అధికారులపై ఆరా

: ఎన్టీఆర్ ట్రస్ట్ అనుమతిని తనిఖీ చేసిన అధికారులు

: రెండు రోజులలో నివేదిక ఇస్తామన్న డిప్యూటి డిఎంహెచ్ఓ

బద్వేలు, డిసెంబరు 30 ప్రభాతవార్త :

పట్టణంలోని సంజీవని మల్టీస్పెషాలిటీ హాస్పిటల్ అనుమతులపై డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ మల్లేష్ తనిఖీ చేశారు. సోమవారం డాక్టర్లతో కలిసి డిప్యూటి డిఎంహెచ్ఓ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంజీవని అనే ఆసుపత్రి మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిగా పేరు పెట్టుకున్న నేపథ్యంలో వాటికున్న అనుమతులు ఉన్నాయా, లేవా అనే దానిపై తనిఖీ చేస్తున్నామన్నారు. అలాగే ఎన్టీఆర్ ఆరోగ్యశ్రీ పథకం కింద ఆసుపత్రికి అనుమతులు ఇచ్చిన నేపథ్యంలో వాటికి సంబంధించిన వివరాలను సేకరిస్తున్నామన్నారు. సంజీవని ఆసుపత్రిపై అనేక ఫిర్యాదులు వచ్చాయని, ఈ ఫిర్యాదులన్నింటిని నమోదు చేసి వివరాలు సేకరిస్తామన్నారు. ఆసుపత్రికి వచ్చే రోగి నుంచి అధిక మొత్తంలో డబ్బులు వసూలు చేయడం లాంటివి జరుగుతున్నట్లు తమకు సమాచారం అందిందన్నారు. రోగికి లేనిపోని స్కానింగ్లు చేసి రోగిని భయాందోళనలకు గురిచేయడమే కాకుండా అనేక విధాలుగా ఇబ్బందులకు గురైనట్లు చిన్న పాటి వైద్యానికి కూడా అధిక మొత్తంలో బిల్లులు చెల్లించాలంటూ రోగులపై ఒత్తిడి తెచ్చినట్లు సమాచారం. మల్టీస్పెషాలిటీ హాస్పిటల్ అంటే వాటికి ఉండాల్సిన అనుమతులు ఈ ఆసుపత్రిలో ఉన్నట్లు కనబడలేదని, అయితే రెండు రోజులపాటు తనిఖీలు చేసి నివేదిక ఇస్తామని తెలిపారు. ఆరోగ్యశ్రీ కింద పొంది చికిత్సలు చేస్తున్నవాటిపై రోజువారి నివేదికలను సేకరిస్తామన్నారు. ఇప్పటికే కొంతమంది ఫోన్ల ద్వారా ఆసుపత్రిలో జరిగిన ఇబ్బందులను తెలిపారని, వాటిని స్టేట్మెంటు రూపంలో రికార్డుచేసి నివేదికను ఉన్నతాధికారులను పంపుతామన్నారు. ఉన్నతాధికారులు ఆదేశాల మేరకు తనిఖీలు చేశామని, ప్రస్తుత పరిస్థితులలో ప్రభుత్వం పేదల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టిపెట్టిందని నిబంధనలను అతిక్రమిస్తే చర్యలు తప్పవని ఆసుపత్రి యాజమాన్యం చెబుతున్న వివరాలను సేకరించి ఇక్కడ జరుగుతున్న వైద్యసేవలను పరిశీలించి ఆసుపత్రికి ఇచ్చిన అనుమతులను క్షుణ్ణంగా అధ్యయనం చేసి వీటిలో ఏవి, నిబంధనలు అతిక్రమించేలా ఉన్నాయి, నిబంధనలకు విరుద్ధంగా ఆసుపత్రిలో ఏమి జరుగుతుందనే వాటిపై సమగ్రసమాచారం సేకరించి నివేదికను తయారు చేసి నివేదికను పంపుతామన్నారు.రెండు రోజులలో సంజీవని మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిపై పూర్తి సమాచారం తెలియజేస్తామని డిప్యూటి డిఎంహెచ్ఓ మల్లేష్ తెలిపారు.

దుప్పిని రక్షించిన అటవీ శాఖ అధికారులు

కాశినాయన, డిసెంబర్ 30 ,ప్రభాత వార్త

కాశినాయన మండలం సావిశెట్టిపల్లె గ్రామం అటవీ ప్రాంతం నుండి సోమవారం ఓ దుప్పి దాహం తీర్చుకోవడానికి వచ్చి ప్రమాదవశాత్తు తెలుగు గంగ కాలవలో పడింది. స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు అటవీ శాఖా ధికారులు, నల్లేరు కొట్టాల గ్రామ ప్రజలు అప్రమత్తమై దుప్పిని ప్రమాదం నుండి రక్షించారు. అనంతరం అటవీశాఖ సిబ్బంది ఆదుప్పిని అటవీ ప్రాంతములో సురక్షితంగా వదిలేశారు.

సబ్ కలెక్టరేట్ ఫైళ్ల దగ్ధం కేసులో గౌతమ్ తేజ్ అరెస్ట్

మదనపల్లి క్రైమ్, డిసెంబర్ 30 ప్రభాతవార్త

మదనపల్లె సబ్ కలెక్టరేట్ ఫైళ్ల దగ్ధంకేసులో జూనియర్ అసిస్టెంట్ గౌతమ్ తేజ్ ను సిఐడి అధికారులు బంగారు పాళ్యంలో అరెస్ట్ చేశారు. రాష్ట్రంలో సంచలనం రేకెత్తించిన సబ్ కలెక్టరేట్ ఫైల్ దగ్ధంకేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న పలమనేరు మండలం బంగారుపాళ్యం సమీపంలో కాపురం ఉంటున్న జూనియర్ అసిస్టెంట్ గౌతమ్ తేజ్ ను ఎట్టికేలకు తిరుపతి సిఐడి అధికారులు అరెస్టుచేసి చిత్తూరు కోర్టులో సోమవారం సాయంత్రం హాజరపరిచడంతో కేసు కీలక మలుపు తిరిగినట్లయింది. కాగా ఈ కేసులో మదనపల్లె మాజీ ఎమ్మెల్యే నావజ్ భాష, పాత ఆర్డీవోలు మురళి, హరిప్రసాద్, రైస్ మిల్ మాధవరెడ్డి, వీఆర్ఏ వెంకటరమణ, తదితరులు ఉండగా వారంతా ముందస్తు బెయిలు పొందినట్లు సమాచారం.

అమ్మవారి శాలలో వైభవంగా అయ్యప్ప పడిపూజ

రాజంపేట అర్బన్, డిసెంబర్ 30 ప్రభాతవార్త

రాజంపేట అమ్మవారి శాలలో సోమవారం అయ్యప్ప పడిపూజ మహోత్సవం వైభవంగా జరిగింది. రాజంపేట ఆర్యవైశ్యసంఘం మాజీ అధ్యక్షుడు పాల ప్రకాష్ ఆధ్వర్యంలో పడిపూజ నిర్వహించారు. గురుస్వాములు కొండా సత్యనారాయణ ,కొత్తపల్లి నాగరాజా, ఆలయ అర్చకులు నరసింహస్వామి , అయ్యప్ప ఆలయ అర్చకులు రాఘవేంద్ర శర్మ పడిపూజ నిర్వహించారు. అయ్యప్ప స్వామి కి అభిషేకాలు నిర్వహించారు. పడిపూజలో అయ్యప్ప స్వాములతో పాటు ఆర్యవైశ్య సోదరులు పాల్గొన్నారు.

మురిగేషన్ పిచ్చిముత్తు సంస్మరణసభ

మదనపల్లె, డిసెంబర్ 30 ప్రభాతవార్త :

చైతన్య స్వచ్ఛంద సేవాసంస్థ నిర్వాహకులు ఆనందం తండ్రి కీ.శే.మురుగేషన్ పిచ్చిమూర్తి వర్ధంతి సందర్భంగా చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థల్లోని చిన్నారులకు స్వెటర్లు, దుప్పట్లు వితరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి తెలంగాణ హ్యూమన్రైట్స్ కమీషన్ విజిలెన్స్ ఛైర్మెన్ కంటి వేణుగోపాల్రెడ్డి, శానిటోరియం ఏవిఎం గుడ్నేస్ విజయకుమార్లకు చిన్నారులు పుష్పగుచ్చాలతో స్వాగతం పలికారు. ముందుగా స్వచ్ఛందసేవాసంస్థ, ఆనంద వృద్ధాశ్రమంలోని మురిగేషన్ పిచ్చిముత్తు చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆనంద్ మాట్లాడుతూ మా తండ్రి స్ఫూర్తితో చైతన్య స్వచ్ఛంద సేవాసంస్థను స్థాపించిడం జరిగిందన్నారు. సుమారు 450మంది చిన్నారులు సంస్థలో లబ్ధిపొందుతున్నారన్నారు. అంతేకాకుండా ఆనంద వృద్ధాశ్రమాన్ని స్థాపించి నిరాశ్రయులైన వృద్ధులను చేరదీసి వారిలో తన తల్లిదండ్రులని చూసుకొంటున్నట్లు పేర్కొన్నారు. అనంతరం చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వాహకులు ఎంపి ఆనంద్ చిన్నారులకు, వృద్ధులకు దుప్పట్లు, స్వెటర్లు పంపిణీ చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో చిన్నారులు, వృద్ధులు పాల్గొన్నారు.

31న 30 పోలీస్ యాక్ట్ అమలు

కమలాపురం, డిసెంబరు 30, ప్రభాతవార్త:

కమలాపురం సర్కిల్ పరిధిలో ఈనెల 31న 30 పోలీస్ యాక్ట్ అమలులో ఉందని సీఐ రోషన్ తెలిపారు. సోమవారం స్థానిక పోలీసు స్టేషన్లో ఎస్సై ప్రతాప్రెడ్డితో కలిసి ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ కమలాపురం పరిధిలోని యువకులకు ప్రజలకు జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు 31న నూతన సంవత్సర వేడుకలు సంబంధించి ఈ కింది సూచనలు పాటించాలన్నారు. రాత్రి 10 గంటల నఉంచి ఉదయం 5 వరకు వాహనాలు తనిఖీ చేయడం జరుగుతుందని డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేయడం జరుగుతుందని తెలిపారు. బైకులపై అధిక వేగంతో ప్రయాణించడం, సైలెన్సర్లు తొలగించి బైకులు నడపడం నేరమన్నారు. ప్రశాంత వాతావరణంలో నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవాలని ప్రజలను కోరారు.

మండలాభివృద్ధిని అడ్డుకొంటున్న టిడిపి

తంబళ్లపల్లె ఎంపిపి సబ్కలెక్టర్కు ఫిర్యాదు

మదనపల్లె, డిసెంబర్ 30 ప్రభాతవార్త :

తంబళ్లపల్లె మండలాభివృద్ధిని టిడిపి నాయకులు అడుగడుగునా అడ్డుకొంటున్నారని వైకాపా ఎంపిపి అనసూయ నారాయణరెడ్డి, ఎంపిటిసిలు, సర్పంచ్లు సబ్కలెక్టర్ మేఘస్వరూప్కు ఫిర్యాదు చేశారు. సోమవారం మదనపల్లె సబ్కలెక్టర్ కార్యాలయంలో వారు తంబళ్లపల్లె మండల ప్రజాపరిషత్కు సంబంధించి సబ్కలెక్టర్కు విన్నవించారు. అనంతరం సబ్కలెక్టర్ ఈ విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకెలుతానన్నారు. ఈ సందర్భంగా వారు విలేకర్లతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఆరు నెలల నుంచి మండల ప్రజాపరిషత్ సమావేశం జరపకపోవడంతో మండల గ్రాంటు గ్రామాభివృద్ధికి నోచుకోకపోతోందన్నారు. సోమవారం తంబళ్లపల్లె ఎంపిడిఓ కార్యాలయం వద్ద టిడిపి నాయకులు దౌర్జన్యంగా అడ్డుకునేందుకు యత్నించారన్నారు. ఎంపిపికి తెలియకుండానే ఎంపిడిఓ మండల మీట్ ఉన్నట్లు ప్రకటించడంతో టిడిపి నాయకులు కార్యాలయం వద్దకు వచ్చి దౌర్జన్యం చేశారన్నారు. మండలమీట్ జరగకపోవడంతో గ్రాంటు నిధులతో అభివృద్ధి చేసేందుకు వీలు లేకుండా పోతోందన్నారు. జిల్లా కలెక్టర్, సిఈఓలు స్పందించి మండల మీట్ సవ్యంగా జరిగి నిధులను గ్రామాభివృద్ధికి వెచ్చించేలా చర్యలు చేయాలన్నారు. స్థానిక పోలీసులు కూడా టిడిపి నాయకులకు వత్తాసు పలుకుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి కమిటీ ఛైర్మెన్ నారాయణరెడ్డి, ఎంపిటిసిలు పద్మనాభరెడ్డి, మహేష్, సర్పంచ్లు శ్రీనివాసులు, చంద్రశేఖర్, అరుణ, కోఆప్షన్సభ్యులు జమాల్బాషా, మాజీ ఛైర్మెన్ మల్లిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కిడ్నీ బాధితునికి ముక్కా కుటుంబం ఆర్థిక సాయం

చిట్వేలి,డిసెంబర్ 30,ప్రభాతవార్త:

కిడ్నీ వ్యాధితో బాధపడుతూ తీవ్ర అనారోగ్యానికి గురైన తిమ్మాయపాలెం గ్రామస్తులు మోడెం చిరంజీవికి టిడిపి బాధ్యులు, కూడా చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి సతీమణి వరలక్ష్మి 1,50,000 వ్యక్తిగత నగదును ఎమ్మెల్యే ఆరవ శ్రీధర్ తో కలిసి సోమవారం బాధితునికి అందించారు. అధైర్య పడవద్దు ఆదుకుంటామని ఆమె తెలిపారు. ప్రభుత్వం నుంచి సాయం చేకూరేలా సహాయం అందిస్తామన్నారు. ఇబ్బంది నుంచి త్వరగా కోలుకోవాలని ఎమ్మెల్యే శ్రీధర్, వరలక్ష్మిలు బాధితులకి సూచించారు. కార్యక్రమంలో జనసేన నాయకులు తాతంశెట్టి నాగేంద్ర, స్థానిక కూటమి నాయకులు పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేయాలి

బద్వేలు అర్బన్, డిసెంబర్ 30, ప్రభాత వార్త

రాయచోటి జిల్లా గాలివీడు మండలంలో విధినిర్వహణలో ఉన్న పరిషత్ అభివృద్ధి అధికారి జవహర్ బాబు ను అగ్రకులస్తుడైన సుదర్శన్ రెడ్డి దాడి చేయడం సరికాదని, ఆయనపై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేయాలని పలువురు ప్రజాసంఘాల నాయకులు సోమవారం డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మాల మహానాడు స్టేట్ ప్రధాన కార్యదర్శి ఎశ్రోమ్, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు శిఖామణిలు మాట్లాడుతూ అగ్రకుల అహంకారంతో దళితులపైనే దాడులు చేయడం తీవ్రంగా ఖండిస్తున్నామని, ఎంపీపీ లేని సమయంలో ఆ సీట్లో కూర్చోవాలని ఎంపీపీ భర్త సుదర్శన్ రెడ్డి దాడి చేయడం సరి కాదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దళిత కమ్యూనిస్టు సీనియర్ నాయకులు జకరయ్య, మాల మహాసేన నాయకులు రవి, దళిత నాయకులు తిరుపాలు, చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

కడప ఆర్డీవో, తాసిల్దార్‌లకు వినతి పత్రాల

కడప కార్పొరేషన్ డిసెంబర్ 30 ప్రభాతవార్త:

బేడా బుడగ జంగంహక్కుల పోరాట సమితి జిల్లా నాయకులు, వైయస్సార్ పార్టీ కడప జిల్లా ప్రధాన కార్యదర్శి పస్తం అంజి ఆధ్వర్యంలో కడప ఆర్డిఓ పి.జాన్ ఇర్విన్, కడప తాసిల్దార్ నారాయణ రెడ్డి లకు వేరు వేరుగా వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా పస్తం అంజి మాట్లాడుతూ భారత రాజ్యాంగంలో డా. బి.ఆర్ అంబేద్కర్ ఎస్సీ కాస్ట్ షెడ్యూల్లో 59 కులాలలో బేడ బుడగ జంగం కులం పొందు పరిచారని తెలిపారు. 1976 లో ఎస్సీ సవరణ చట్టం అమ్మిడిమెట్ యాక్ట్ 108 ప్రకారం ఆంధ్రప్రదేశ్ లో బేడ బుడగ జంగం వారిని కలెక్టర్, ఆర్డిఓ ల ద్వారా కులాధ్రివీకరణ పత్రాలు ఇవ్వాలని రాష్ట్ర జనరల్ అడ్మినిస్ట్రేటర్ జీవో 838/1976 కేంద్రం విడుదల చేసిందన్నారు. అప్పటి నుంచి 2008 వరకు మాకు క్యాస్ట్ సర్టిఫికెట్లు ఇవ్వడం జరిగినది. 2008లో జీవో జీవో 144 తీసుకొచ్చి బేడ బుడగజం కులం వారికి సర్టిఫికెట్లు నిలిపివేషాలని బాధను వ్యక్తం చేశారు. సీఎం చంద్రబాబు 2017 లో జీవో 96 ప్రకారం బేడ బుడగ జంగం కమ్యూనిటీ కోసం వన్ మెన్ కమిషన్ జేసి శర్మ ను నిర్మించారు. జెసి శర్మ రాష్ట్ర మంత తిరిగి బేడ బుడగ జంగం కులం వారికి సర్టిఫికెట్ ఇవ్వవచ్చని ప్రభుత్వానికి నివేదిక ఇచ్చారని చెప్పారు. 2019లో జనవరి 29వ అసెంబ్లీలో తీర్మానించి బేడ బుడగ జంగం కులం వారిని ఎస్సీలుగా గుర్తించి కేంద్రానికి నివేదిక పంపించారని తెలిపారు. అప్పటి సీఎం వైఎస్ జగన్ రెడ్డి జీవో 104 వేసి తిరిగి మళ్లీ క్యాబినెట్లో ఆమోదం తెలిపి కేంద్రానికి పంపించారని పేర్కొన్నారు. బేడ బుడగ జంగం కులం విషయం ఎస్సీ వర్గీకరణ కమిషన్ దృష్టికి తీసుకువెళ్లాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమములో లక్షమయ్య వెంకటేష్, ఆంజనేయులు, బాలస్వామి పాల్గొన్నారు.

నర్సింగ్ అసోసియేషన్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి గా జె.జ్యోతి

కడప కార్పొరేషన్ డిసెంబర్ 30 ప్రభాత వార్త

ఏపీ యన్‌జిజివో నర్సింగ్ అసోసియేషన్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా జె.జ్యోతి ఎన్నికైనట్లు ఏపీ యన్జి జి వో రాష్ట్ర అధ్యక్షులు కె వి శివారెడ్డి, కడప జిల్లా అధ్యక్షులు బి శ్రీనివాసులు, రాష్ట్ర ఉపాధ్యక్షులు వై. ప్రసాద్ యాదవ్ తెలిపారు. అనంతరం ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు. సోమవారం విజయవాడ ఏపీ యన్ జి జి వో హోమ్ లో రాష్ట్ర గవర్నమెంట్ నర్సింగ్ అసోసియేషన్ కార్యవర్గ సమావేశం రాష్ట్ర అధ్యక్షులు రాధమ్మ, రాష్ట్ర కార్యదర్శి కోటమ్మ ఆధ్వర్యంలో జరిగింది. కార్యక్రమంలో కడప జిల్లా కోశాధికారి నిత్యపూజయ్య, జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాసులు, మహిళా జిల్లా నాయకులు యన్. గౌరీ, సిటీ ఉపాధ్యక్షులు పద్మనాభం పాల్గొన్నారు.

ఎంపీడీవోపై దాడిని ఖండించిన టీడీపీ శ్రేణులు

తంబళ్లపల్లె, డిసెంబరు 30, ప్రభాతవార్త:

అన్నమయ్య జిల్లా గాలివీడు ఎంపీడీవో జవహర్ బాబుపై దాడి చేయడం ప్రజాస్వామ్యమని మండల చెరువు సంఘం అధ్యక్ష, ఉపాధ్యక్షులు కొటాల శివకుమార్, ఆదిరెడ్డిలు తీవ్రంగా ఖండించారు. ఈ విషయమై వారు స్థానిక ఎండీవో ఉపేందర్‌రెడ్డికి సంఘీభావం తెలిపి అధికారులపై దాడికి పాల్పడిన వైకాపా నాయకులపై తీవ్రమైన కేసులు బనాయించి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కోసువారిపల్లె బీసీ నాయకుడు శివరాం, ఎస్టీ నాయకుడు వెంకటరమణ, రామచంద్ర, టీడీపీ నాయకులు ఉన్నారు.

నా భూమికి దారి వదలండి మహాప్రభో..!

జమ్మలమడుగు, డిసెంబరు 30, ప్రభాతవార్త:

మైలవరం మండలం దొడియం గ్రామ పొలిమేరలో 1-61-1 సర్వే నెంబరులో తనకు 2.53 ఎకరాల సొంత పట్టా భూమి ఉందని, ఆ పొలానికి వెళ్లే దారిని సోలార్ యాజమాన్యం ముళ్లకంచెతో మూసివేస్తున్నారని బాబుసానిపలెకు చెందిన రైతు గువ్వల లక్ష్మిరెడ్డి సోమవారం జమ్మలమడుగు ఆర్డీవోకు ఫిర్యాదు చేశారు. తన తాతల కాలం నుంచి ఆ పొలాన్ని సాగు చేసుకుంటున్నామని తెలిపారు. ఈవిషయమై పలుమార్లు తాను సోలార్ అధికారులకు విన్నవించుకున్నా వారు స్పందించడం లేదని పొలానికి వెళ్లే దారిని మూసేసఉన్నారని ఆరోపించారు. తన పొలాన్ని కూడా కొనుగోలు చేయకుండా ఆక్రమించిందని దారిని మూసివేశారని మరో రైతు దారా రంగప్ప పేర్కొన్నారు. బాధితుల ఫిర్యాదును సావధానంగా విన్న ఆర్డీవో సాయిశ్రీ తాను విచారణ చేసి న్యాయం చేస్తానని రైతులకు హామీ ఇచ్చారు.

ఆత్మీయ సమ్మేళన సభకు తరలిన మాలమహానాడు

రామసముద్రం, డిసెంబర్ 30 ప్రభాతవార్త :

పుంగనూరులో నిర్వహించిన మాలమహానాడు గర్జన ఆత్మీయ సమ్మేళన సభకు మండలం నుంచి మాల సోదరులు పెద్ద ఎత్తున తరలివెళ్ళారు. స్థానిక అంబేద్కర్ సర్కిల్ కూడలి నుంచి ఆసంఘ మండల అధ్యక్షులు క్రిష్ణప్ప ఆధ్వర్యంలో అధిక సంఖ్యలో తరలి వెళ్ళారు. ఈ కార్యక్రమంలో ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సభకు తరలిన వారిలో కొమ్ము నారాయణ, బాలాజి, శివ, వెంకటేష్, నాగరాజు, గంగప్ప, నరసింహులు, రమణ, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

నేడు పింఛన్ల పంపిణీ

దువ్వూరు, డిసెంబర్ 30, ప్రభాతవార్త:

మండల పరిధిలోని 15గ్రామ సచివాలయాల పరిధిలో మంగళవారం వృద్ధులకు, వికలాంగులకు, వితంతువులకు పింఛన్లు పంపిణీ చేస్తున్నట్లు ఎంపీడీ ఓ రామకృష్ణ తెలిపారు. మండలంలో 7259మందికి పింఛన్లు మంజూరు అయ్యాయని, వారికి గాను 3కోట్ల 52లక్షలు సోమవారం బ్యాంక్‌ల ద్వారా సచివాలయ సిబ్బందికి అందజేశామన్నారు. మండలంలో 120మంది సిబ్బంది మంగళవారం ఉదయాన్నే పింఛన్లు పంపిణీ చేస్తారని, లబ్దిదారులు ఇళ్ల వద్ద ఉండి పింఛన్లు తీసుకోవాలని పేర్కొన్నారు.

అమిత్‌షాను మంత్రివర్గంనుంచి తొలగించాలి

ములకలచెరువు, డిసెంబర్ 30 ప్రభాతవార్త :

అమిత్‌షాను కేంద్ర మంత్రి వర్గం నుంచి తొలగించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి అంజనప్ప డిమాండ్ చేశారు. రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బిఆర్.అంబేద్కర్‌పై రాజ్యసభలో అవమానకరమైన, అప్రతిష్టాకరమైన వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోంమంత్రి అమిత్‌షా రాజీనామా చేయాలని కోరుతూ సోమవారం ఆర్టీసి బస్టాండుకు ఎదురుగా నిరసన చేపట్టారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఎం జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ రాజ్యసభలో అంబేద్కర్‌పై అవమానకరమైన వ్యాఖ్యలు చేయడంపై దేశవ్యాప్తంగా ఆగ్రహావేశాలు, నిరసనలు వెల్లువెత్తుతున్నాయన్నారు.అమిత్‌షా, ప్రధాని మోడీ దేశ సంపదను అంబానీ, అదానీలకు దోచిపెడుతున్నారని ఆరోపించారు. మనుధర్మం కులధర్మాలకు వ్యతిరేకంగా పోరాడాలన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రాల రమణ, మండల కార్యదర్శి కదిరి అంజనప్ప, వెంకటరమణనాయుడు, మల్లికార్జున, రమేష్‌బాబు, రవి, నాగరాణి, సుబ్బన్న, కదిరప్ప, రామచంద్ర, పెద్దన్న, శంకరమ్మ, నజీమా, అమరావతి పాల్గొన్నారు.

సభ్యత్వ నమోదుతో టిడిపి బలోపేతం

మదనపల్లె, డిసెంబర్ 30 ప్రభాతవార్త :

సభ్యత్వ నమోదుతో తెలుగుదేశం పార్టీ మరింత బలోపేతం కానున్నదని టిడిపి మైనార్టీ సీనియర్ నాయకులు ఎస్ఎ.మస్తాన్ తెలిపారు. సోమవారం 13వ వార్డు మోతీనగర్‌లో వార్డు ఇన్‌చార్జీ నస్రీన్‌తాజ్ ఆధ్వర్యంలో టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన ఎస్ఎ.మస్తాన్ మాట్లాడుతూ టిడిపిలో వంద రుపాయలు కట్టి సభ్యత్వ నమోదు తీసుకొన్న వారికి రూ.5లక్షలు భీమాసౌకర్యం పార్టీ కల్పిస్తుందన్నారు. పార్టీ సభ్యత్వం పొందిన వారు ప్రమాదవశాత్తు ఏదైనా జరిగితే వారికి భీమాసౌకర్యం కల్పించడం జరుగుతుందన్నారు. నియోజకవర్గంలో ఎమ్మెల్యే షాజహాన్‌బాషా ఆధ్వర్యంలో పెద్దఎత్తున ప్రజలు పార్టీ సభ్యత్వం తీసుకోవడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి నారాచం ద్రబాబునాయుడు ఆధ్వర్యంలో రాష్ట్రం అన్ని విధాల అభివృద్ధి చెందుతున్నారు. అర్హులైన వారందరికి ప్రభుత్వ పథకాలు మంజూరు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సాధిక్, నవీన్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ భవన నిర్మాణానికి చర్యలు తీసుకోండి

మదనపల్లె, డిసెంబర్ 30 ప్రభాతవార్త :

అంబేద్కర్ భవన నిర్మాణ పనులు చేపట్టేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని బహుజన యువసేన రాష్ట్ర అధ్యక్షులు పునీత్ తెలిపారు. సోమవారం ఆయన అనుచరులతో కలసి సబ్‌కలెక్టర్‌కు విన్నవించారు. ఈ సందర్భంగా పట్టణంలోని రెడ్డప్పనాయుడుకాలనీలో అంబేద్కర్ కమ్యూనిటి హాలు కొరకు ఎస్ఈ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు సహదేవ, డివిజన్ అధ్యక్షులు చిన్నప్పలు అంబేద్కర్ భవన నిర్మాణం కోసం గతంలో అధికారులకు విన్నవించగా సర్వేనెంబర్ 328 లో 20కుంటల భూమిని కేటాయించారన్నారు. భవన నిర్మాణానికి ఎస్సి కార్పోరేషన్ నుంచి రూ.25లక్షలు మంజూరు చేశారన్నారు. అయితే ఈ నిధులతో బేస్‌మెంట్ వరకు పనులు జరిగాయాన్నారు. కొందరు వ్యక్తులు ఆ స్థలం తమదని కోర్టును ఆశ్రయించగా కోర్టు కేసు కొట్టివేసిందన్నారు. అయితే ఇంతవరకు పనులు చేపట్టలేదని ఆయన తెలిపారు. ఇకనైనా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.

అమిత్‌షాను మంత్రివర్గంనుంచి తొలగించాలి

మదనపల్లె, డిసెంబర్ 30 ప్రభాతవార్త :

అమిత్‌షాను కేంద్ర మంత్రివర్గం నుంచి తొలగించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి పి.శ్రీనివాసులు డిమాండ్ చేశారు. రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బిఆర్.అంబేద్కర్‌పై రాజ్యసభలో అవమానకరమైన, అప్రతిష్టాకరమైన వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోంమంత్రి అమిత్‌షా రాజీనామా చేయాలని కోరుతూ సోమవారం నిరసన చేపట్టారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఎం జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు మాట్లాడుతూ రాజ్యసభలో అంబేద్కర్‌పై అవమానకరమైన వ్యాఖ్యలు చేయడంపై దేశవ్యాప్తంగా ఆగ్రహావేశాలు, నిరసనలు వెల్లువెత్తుతున్నాయన్నారు.అమిత్‌షా, ప్రధాని మోడీ దేశ సంపదను అంబానీ, అదానీలకు దోచిపెడుతున్నారని ఆరోపించారు. మనుధర్మం కులధర్మాలకు వ్యతిరేకంగా పోరాడాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు నాగరాజు, రాజబాబు, రమణ, ఆప్రిద్, లతీఫ్, సిపిఐ నాయకులు తిరుమల, దేవా, ఆటో యూనియన్ నాయకులు అంజాద్, ప్రసాద్, గంగులప్ప తదితరులు పాల్గొన్నారు.

అర్జీదారుల సమస్యలను పరిష్కరించాలి

దువ్వూరు, డిసెంబర్ 30, ప్రభాతవార్త:

ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ప్రజల నుండి వచ్చే అర్జీలను సకాలంలో పరిష్కరించాలని మండల తహసీల్దార్ ఇక్బాల్ బాష అన్నారు. సోమవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో మండల స్థాయి అధికారులు ప్రజా సమస్యల పరిష్కార వేదికను నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రజల నుండి, రైతుల నుండి వినతిపత్రాలను స్వీకరించారు. అనంతరం తహసీల్దార్ ఇక్బాల్ బాష మాట్లాడుతూ అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి మండలంలో వచ్చిన ధరఖాస్తులను ఇక్కడే పరిష్కరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ రామకృష్ణ, డిప్యూటి తహసీల్దార్‌లు వేణుగోపాల్, కరీముల్లా, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

రామసముద్రంలో సైన్స్‌పేర్

రామసముద్రం, డిసెంబర్ 30 ప్రభాతవార్త :

మండలంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సైన్స్ పేర్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ-2 ఆంజినేయులు, హెచ్ఎం చిట్టిబాబులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు సైన్స్ పట్ల అవగాహన పెంచుకొని భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను ఆదిరోహించాలని కొనియాడారు. ఉపాధ్యాయులు సైన్స్ అవశ్యకతపై విద్యార్థులకు పూర్తి అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఫణి, నరేంద్ర, లక్ష్మికళ, హసీనా, పైరోజ్, రాజేష్, నారాయణస్వామి తదితరులు పాల్గొన్నారు.

నేడు తుమ్మచెట్లపల్లెలో పెన్షన్లు పంపిణీ

కురబలకోట, డిసెంబర్ 30 ప్రభాతవార్త :

కురబలకోట మండలం అంగళ్ళు పంచాయితీ తుమ్మచెట్లపల్లెలో నేటి ఉదయం 10గంటలకు ఎన్‌టిఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ చేయనున్నట్లు మండల అధ్యక్షులు వైజి.సురేంద్ర తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెన్షన్ల పంపిణీ కార్యక్రమానికి టిడిపి తంబళ్ళపల్లె నియోజకవర్గ ఇన్‌చార్జ్ దాసరిపల్లె జయచంద్రారెడ్డి హాజరుకానున్నట్లు తెలిపారు. కావున మండలంలోని టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

విశ్వం కళాశాలలో పవర్‌బిఐ వర్క్‌షాపు

కురబలకోట, డిసెంబర్ 30 ప్రభాతవార్త :

అంగళ్ళుకు సమీపంలోని విశ్వం ఇంజనీరింగ్ కళాశాలలో సోమవారం పవర్‌బిఐ వర్క్‌షాపును నిర్వహించారు. ఎంబిఏ, ఎంసిఏ విద్యార్థుల కోసం ప్రత్యేక పవర్‌బిఐ వర్క్‌షాపును నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి.రమణారెడ్డి తెలిపారు. ఈవర్క్‌షాపులో బెంగళూరుకు చెందిన ఎల్‌టిఐ మైండ్‌ట్రీ టీమ్ లీడర్‌గా పనిచేస్తున్న రమేష్ పవర్‌బిఐ యొక్క ప్రాముఖ్యత విద్యార్థులకు నిర్వహించారు. ఆన్‌లైన్ డేటా విశ్లేషణతో బిజినెస్ డిసిప్లైయిన్‌లో తీసుకోవడంలో పవర్ ఆర్‌బిఐ ఎలా దోహదపడుతుందని ప్రాక్టికల్‌లో వివరించారు. ఈకార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, ప్లేస్‌మెంటు ఆఫీసర్ కేదార్‌గౌరవ్, ఎంబిఏ, ఎంసిఏ అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వండవంక చెరువుకు జలకళ కల్పించడమే తమ ధ్యేయం

నిమ్మనపల్లె, డిసెంబర్ 30 ప్రభాతవార్త :

వండవంక చెరువుకు జలకళ కల్పించడమే తమ ధ్యేయమని స్థానిక ఎమ్మెల్యే షాజహాన్‌బాషా అడుగుజాడల్లో నడిచి చెరువుకు పూర్తివైభవం తెస్తానని చెరువుసంఘ అధ్యక్షులు పుంగనూరు రెడ్డప్ప అన్నారు. సోమవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ మదనపల్లె నియోకవర్గం నిమ్మనపల్లె మండలం తవళం అటవీప్రాంతంలో మాజీ ఎమ్మెల్యే శోభమ్మ ప్రత్యేకచొరవతో దాదాపు 20ఏళ్ళ క్రితం ఈ చెరువును నిర్మించారు. అప్పటి నుంచి నేటికి ఒక్కసారి కూడా చెరువు నిండలేదు. కారణాలు చూస్తే ఈ చెరువుకు పైబాగాన చిన్న చిన్న గేట్లు, చెక్‌డ్యామ్‌లు లేకపోవడంతో చెరువుకు నీరు అందడం లేదని ఈ పనులు చేయడంతో పాటు చెరువుకింద ఆయకట్టు భూములు ప్రతి సెంటుకు కాలువల ద్వారా నీరు అందించి సంవత్సరానికి రెండుపంటలు పండేటట్లు తమవంతు కృషి చేస్తానన్నారు. పార్టీలో ఈ స్థాయికి తెచ్చిన మాజీ ఎంపిపి రామకృష్ణకు పార్టీ మాజీ అధ్యక్షులు రాజన్న, సర్పంచ్ రెడ్డప్పలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

సర్పంచ్ విశ్వనాథ్‌రెడ్డికి బెయిల్

కురబలకోట, డిసెంబర్ 30 ప్రభాతవార్త :

వైకాపాకు చెందిన అంగళ్ళు గ్రామ సర్పంచ్ పోరెడ్డి విశ్వనాథ్‌రెడ్డికి సోమవారం బెయిల్ మంజూరు అయింది. అంగళ్ళులోని పోలీస్‌స్థలం వివాదంలో సర్పంచ్‌తో పాటు డిష్‌కుమారి, ముత్రా దామోదర్‌రెడ్డి, జేసిబి క్రిష్ణమూర్తిలను పోలీస్‌లు అరెస్టు చేసి కోర్టులో హాజరుపరచగా న్యాయమూర్తి రిమాండ్‌కు తరలించారు. 15రోజుల అనంతరం పై వారందరికి బెయిల్ మంజూరు అయింది. దీంతో సర్పంచ్ అనుచరులు, అభిమానులు సంబరాలు జరుపుకొన్నారు.

వేడుకలు ఘనంగా జరుపుకోండి : ఎస్ఐ

రామసముద్రం, డిసెంబర్ 30 ప్రభాతవార్త :

మండలంలో నూతన సంవత్సర వేడుకలు ఎలాంటి వాంచనీయ సంఘటనలు జరగకుండా జరుపుకోవాలని ఎస్ఐ వెంకటసుబ్బయ్య తెలిపారు. పోలీస్ నిబంధనలను అతిక్రమిస్తే కఠిన చర్యలు ఉంటాయన్నారు. 31న మంగళవారం రాత్రి యువకులు బైక్ రైడింగ్‌లు, మద్యం సేవించడం లాంటి అసాంఘీక కార్యక్రమాలు చేపట్టకుండా ఇంటిఆవరణంలోనే పిల్లలు, పద్దేలు అందరూ కలసి వేడుకలు నిర్వహించుకోవాలన్నారు.

ఉపాధ్యాయునిపై చర్యలు తీసుకోవాలి

వేంపల్లి, డిసెంబరు 30, ప్రభాతవార్త :

అమిత్ షా రాజీనామా చేయాలంటూ రోడ్డెక్కిన ఉపాధ్యాయుడి పై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని భాజపా జిల్లా ప్రధాన కార్యదర్శి గాలి హరి ప్రసాద్ అన్నారు ఈ మేరకు సోమవారం భాజపా నేతలతో కలసి మండల విద్యాశాఖ అధికారి జాఫర్ సాదిక్ కు వినతిపత్రం సమర్పించారు. అనంతరం అయన మాట్లాడుతూ ఈ నెల 27వ తారీకు చక్రాయపేట మండలం నాగలుగట్టు పల్లె ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుడు రాజకీయ పార్టీ నేతలతో కలసి కేంద్ర మంత్రి అమిత్ షా కు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నిరసన వ్యక్తం చేయడాన్ని భాజపా ఖండిస్తోందని తెలిపారు. ఒక ప్రభుత్వ ఉద్యోగిగా ఉంటూ కేంద్ర మంత్రిని విమర్శించటం ఏమిటని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నేషనల్ కౌన్సిల్ సభ్యులు కె రామచంద్రారెడ్డి, బొమ్మిరెడ్డి లక్ష్మీరెడ్డి, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షురాలు పి సుస్మా, వాణిజ్య విభాగం జిల్లా అధ్యక్షులు దొంతు సుమన్, మండల శాఖ అధ్యక్షులు మునగల వెంకటరమణ ప్రసాద్ రెడ్డి, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సునీల్, ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముద్ది శివ కుమార్, చరణ్ తదితరులు పాల్గొన్నారు

బొమ్మన ఫౌండేషన్ సేవలు అభినందనీయ

బద్వేల్ అర్బన్, డిసెంబర్ 30, ప్రభాత వార్త

బీజేవైఎం జిల్లా అధ్యక్షులు, బొమ్మన ఫౌండేషన్ డైరెక్టర్ బొమ్మన విజయ్ వేడుకలను వార్త జర్నలిస్ట్ వి.వి రమణ, ఆవులేటి శేఖర్ రాయల్‌ల ఆధ్వర్యంలో పట్టణంలోని ఆనంద నిలయం నిరాశ్రయుల వసతి గృహంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా ముందుగా బొమ్మన విజయ్ కి పలువురు శాలువా కప్పి, స్వీట్ తినిపించారు. అనంతరం ఆసరా కోల్పోయిన అనాధ వృద్ధులకు విజయ్ చేతుల మీదుగా తినుబండారాలు, పండ్లు, స్వీట్స్, వితరణతో పాటు రెండు బస్తాల బియ్యం అందజేయడంపై పలువురు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన బిజెపి జిల్లా మాజీ అధ్యక్షులు శ్రీనాథ్ రెడ్డి, జనరల్ సెక్రెటరీ వెంకటసుబ్బారెడ్డి ,జిల్లా ఉపాధ్యక్షులు బీరం సుబ్బారెడ్డి, కార్యదర్శి రామకృష్ణారెడ్డి, ఏపీయాదబ్యూజే నియోజకవర్గ అధ్యక్షులు భూమిరెడ్డి వెంకటేష్, డాక్టర్ కోటా సుమన్, వ్యవసాయ మార్కెట్ యార్డ్ మాజీ డైరెక్టర్ పబ్బతి చంద్రశేఖర్, సత్య టౌన్ షిప్ అధినేత ఎస్. వి .సుబ్బారావు, ఆవుల కృష్ణ కిషోర్, దేవి రెడ్డి సురేష్ బాబు, మనోజ్, తోపాటు పలువురు మాట్లాడుతూ బొమ్మన ఫౌండేషన్ ఆధ్వర్యంలో జిల్లాలో అనేక సేవా కార్యక్రమాలను చేపట్టడంలో వారికి సాటి ఎవరూ లేరన్నారు. అనాధ వృద్ధుల బాగోగుల గురించి వారు అడిగి తెలుసుకుని, అనాధ వృద్ధాశ్రమానికి తమ ఫౌండేషన్ ద్వారా అవసరమైన సహాయ సహకారాలు అందజేసేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకులు పిడతల రవికుమార్, ఆవేపా జాయింట్ సెక్రెటరీ బైశాని కార్తీక్,చిన్ని నరసింహతో పాటు పలువురు పాల్గొన్నారు.

జవహర్ బాబును పరామర్శించిన పార్లమెంటు కార్యదర్శి నాగమునిరెడ్డి

సిద్దవటం, డిసెంబరు 30, ప్రభాతవార్త:

రిమ్స్‌లో ఎంపీడీవో జవహర్‌బాబును పార్లమెంటు కార్యదర్శి నాగమునిరెడ్డి పరామర్శించారు. అలాగే భవనాసి ఓబులయ్యలు ఆరోగ్య సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ విధి నిర్వహణలో ఉన్న ఒక మండల స్థాయి ప్రభుత్వ అధికారి జవహర్‌బాబుపై దాడి చేసిన వైసీపీ గూండాలపై కఠినమైన చర్యలు తీసుకొని శిక్షించాలని వారు కోరారు. వైసీపీ అధికారం పోయినా వారి రౌడీయిజం తగ్గలేదని గాయపడిన ఎంపీడీవో గతంలో సిద్దవటం ఎంపీడీవోగా విధులు నిర్వహించారని విధి నిర్వహణలో అంకితభావంతో అందరితో కలిసి పనిచేసే వ్యక్తి అని అంతటి మంచి వ్యక్తిపై దాడి చేయడం నీజమైన చర్య అన్నారు. ఎంపీడీవో త్వరగా కోలుకొని విధి నిర్వహణలో భాగస్వామ్యం కావాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు రెడ్డన్న, పెంచలయ్య తదితరులు పాల్గొన్నారు.

విశ్వజ్యోతి స్కూలు విద్యార్థుల ప్రతిభ

జమ్మలమడుగు, డిసెంబరు 30, ప్రభాతవార్త:

జమ్ము కాశ్మీర్‌లో డిసెంబరులో నిర్వహించిన జాతీయ స్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలో జమ్మలమడుగు పట్టణంలోని విశ్వజ్యోతి స్కూలు విద్యార్థి జయచరణ్ పాల్గొని తన జట్టును 3వ స్థానంలో నిలిపి ఉత్తమ ప్రతిభను కనబరిచాడని పాఠశాల కరస్పాండెంట్ మారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ కిరణ్, వైస్ ప్రిన్సిపల్ శ్రీనివాసరెడ్డి, కుబ్రా, పీఈటీ సంజీవ, షాహీనా, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారం

జమ్మలమడుగు, డిసెంబరు 30, ప్రభాతవార్త:

ప్రబోధ సేవా సమితి ఇందూ జ్ఞాన వేదిక జమ్మలమడుగు కమిటీ

మున్సిపల్ కౌన్సిల్ అజెండాలో చేర్చిన పనులకు ఆమోదం

మైదుకూరు,డిసెంబర్ 30,ప్రభాతవార్త:

మైదుకూరు మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో చైర్మన్ మాచనూరు చంద్ర ఆధ్వర్యంలో కౌన్సిలర్లకు అజెండా చదివి వినిపించడం జరిగింది. కార్యక్రమంలో అజెండాలో చేర్చిన పనులపై చైర్మన్ మాచనూరు చంద్ర, మాట్లాడుతూ మున్సిపాలిటీలో కొన్నిచోట్ల ఆక్రమణపై చర్యలు తీసుకోవాలని గత వైఎస్ఆర్సిపి ప్రభుత్వంలో ఎక్కడ ఆక్రమణలు జరగలేదని తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన ఆరు నెలలకే స్థలాలు ఆక్రమణలకు గురవుతున్నాయని వాటిపై చర్యలు తీసుకోవాలని కమిషనర్ యం.శ్రీనివాస్ రెడ్డికి ఆదేశించారు. మున్సిపాలిటీలో అనేక చోట్ల వాటర్ పంప్ సెట్లు కొత్తవి బిగించారు. వాటి స్థానంలో పాత వాటర్ పంప్ సెట్లు ఉన్న వాటిని అవి ఏమి చేశారని కౌన్సిలర్ ప్రశ్నించడం జరిగింది. అంతేకాకుండా పాత పంపు శెట్లు, మోటర్లు, వైర్లు, పైపులు ఏమయ్యాయని అవి తేల్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజా సమస్యలను వార్డు కౌన్సిలర్ సభ్యులు వీధులలో సైడ్ కాలువలపై ఆక్రమణలు, వీధుల్లో ఆక్రమణ కట్టడాలను, పారిశుద్ధ్య పన్నులు, డ్రైనేజ్ కాలువల అస్తవ్యస్తం, విద్యుత్ సమస్యలు, వీధిలైట్లు, పాత విద్యుత్ స్తంభాల స్థానంలో కొత్త విద్యుత్ స్తంభాలు, పలు సమస్యలపై ఎక్కడ ప్రస్తావించకపోవడం అందర్నీ ఆశ్చర్యాన్ని గురి చేస్తుంది. మున్సిపాలిటీ ఏర్పడిన తర్వాత మైదుకూరు పట్టణానికి మెరుగు దిద్దడంలో పట్టణ ప్రణాళిక విషయంలో ఎక్కడ ముందడుగు లేదు ప్రధాన రహదారుల్లో ట్రాఫిక్ సమస్యలు,ఫుట్ పాతులపై ఆక్రమణదారులు విచ్చలవిడిగా ముందుకు సాగడము,పాదచారులకు పట్టణ ప్రజలకు పెద్ద సమస్యగా ఉంది.ప్రధాన రహదారుల్లో విచ్చలవిడిగా వ్యర్థ పదార్థాలు ఎక్కడపడితే అక్కడ వేయడం. ప్రజల ఆరోగ్యాన్ని గాలికి వదిలేసి హోటల్లు, చికెన్ సెంటర్లు, మటన్, వ్యాపారస్తులపై చర్యలు తీసుకోకపోవడం. అధికారుల పర్యవేక్షణ లోపించడంతో పట్టణ ప్రజల అనారోగ్యానికి గురవుతున్నారు. ఈ మధ్యకాలంలో పట్టణంలో బిర్యాని సెంటర్లు, బేకరీలు, పానీపూరి సెంటర్లు, ఇతరత్రా వ్యాపారస్తులు కల్తీ పదార్థాలతో అధికంగా వ్యాపారం చేస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. అధికారులు తనిఖీ చేయకపోవడం చర్యలు లేకపోవడంతో వ్యాపారస్తుల్లో భయం లేకుండా పోయింది. మున్సిపాలిటీలో పనిచేస్తున్న కొంతమంది సిబ్బంది మామూలు మత్తులో కొందరు చేతివాటం ప్రదర్శించడం అలాంటి వారిపై చర్యలు తీసుకోవాలని.దుకాణాలలో, హోటల్, వ్యాపార సముదాయాలలో, కల్తీ వస్తువులపై ఎప్పటికప్పుడు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని మున్సిపాలిటీ ప్రజలు వేడుకుంటున్నారు. కార్యక్రమంలో మున్సిపాలిటీ వైస్ఛైర్మన్ రేణుక, కమిషనర్ యం. శ్రీనివాసరెడ్డి సిబ్బంది, సచివాలయ సిబ్బంది, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

భూముల కొనుగోలుపై విచారణను స్వాగతిస్తాం

ప్రొద్దుటూరు డిసెంబర్ 30 ప్రభాతవార్త

నియోజకవర్గంలో జగనన్న కాలనీలకు సంబంధించిన భూముల కొనుగోలులో రాష్ట్ర ప్రభుత్వం విచారణ చేపట్టడానికి స్వాగతిస్తామని కానీ విచారణలో అవినీతి జరిగిందని నివేదిక ఇవ్వకపోతే సహించమన్న స్థానిక ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి వ్యాఖ్యలు అభ్యంతరకరమని వైసిపి రాష్ట్ర అధికార ప్రతినిధి మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి అన్నారు. సోమవారం స్థానిక పోరెడ్డి నరసింహారెడ్డి వివాహంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ నియోజకవర్గంలో సుమారు 24 వేల మంది ఇల్లు లేని నిరుపేదలకు నాటి వైసీపీ ప్రభుత్వం ఇంటి పట్టాలను మంజూరు చేసి 18 వేల మందికి ఇల్లు నిర్మించేందుకు శ్రీకారం చుట్టిందన్నారు. భూముల కొనుగోలులో అవినీతి జరిగిందని స్థానిక ఎమ్మెల్యే నంద్యాల వరదరాజు రెడ్డి ఫిర్యాదు చేసిన నేపథ్యంలో ప్రభుత్వం విచారణకు ఆదేశించింది అన్నారు. ఎక్కడ అవినీతి జరిగినా ప్రజల సొమ్ము దుర్వినియోగం జరిగిన విచారణ చేపట్టడానికి స్వాగతిస్తామన్నారు. అందులో భాగంగానే జగనన్న కాలనీలకు సంబంధించిన భూములలో విచారణకు స్వాగతిస్తున్నామన్నారు కానీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి భూముల కొనుగోలులో అవినీతి జరగలేదని నివేదిక ఇస్తే సహించబోమని అధికారులతో చెప్పడం పై ఆయన అభ్యంతర వ్యక్తం చేశారు. రాష్ట్రంలో మీ ప్రభుత్వమే అధికారంలో. ఉందని ఎలాంటి విచారణకైనా తాము సిద్ధమని ఆయన స్పష్టం చేశారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి నాగరాజు కౌన్సిలర్ ఎం వి సుబ్బారెడ్డి మన్నె సత్యం వైసీపీ నాయకులు నల్లదేసి జంగమయ్య తదితరులు పాల్గొన్నారు.

నేడే వెలుగు ఆఫీసులో ఉద్యోగ మేళ

రాజంపేట, డిసెంబర్ వా 30, ప్రభాత వార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఏ. పి. స్టేట్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ సీడాప్ జిల్లా ఉపాధి కార్యాలయం సంయుక్త ఆధ్వర్యంలో జరిగే జాబ్ మేళ మంగళవారం ఎన్నమయ్య జిల్లా రాజంపేట లోని వెలుగు ఆఫీసుకార్యాలయంలో నిర్వహించడం జరుగు తుందనీ జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి దాసరి నాగార్జున సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 31,మంగళవారం జరిగే ఈ ఉద్యోగ మేళాకు నిరుద్యోగులైన యువతి, యువకులు హాజరై ఈ సదవ కాశాన్ని ఉపయోగించుకోవాలన్నారు. ఈ జాబ్ మేళ లో ముత్తూట్ ఫైనాన్స్, క్రెడిట్ ఆక్సస్ గ్రామీణ కంపెనీలు పాల్గొంటారన్నారు. కావున ఆసక్తి ఉన్న నిరుద్యోగ యువతి, యువకులు ఉదయం 10 గంటలకు హాజరైఈ అవకాశం ను సద్వినియోగం చేసుకోవాలనిఆయన కోరారు.

కోఆపరేటివ్ టౌన్ బ్యాంక్ క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రొద్దుటూరు అర్బన్, డిసెంబర్ 30 ప్రభాతవార్త :

స్థానిక నెహ్రూ రోడ్లోని ఎమ్మెల్యే కార్యాలయంలో సోమవారం ప్రొద్దుటూరు కోఆపరేటివ్ టౌన్ బ్యాంకు 2025 క్యాలెండర్ను శాసనసభ్యులు నంద్యాల వరదరాజు రెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టౌన్ బ్యాంక్ అధ్యక్షుడు బొగ్గుల వెంకట సుబ్బారెడ్డి, సీఇఓ కె నిరంజన్ రెడ్డి డైరెక్టర్ గంగాధర్ పాలకవర్గం, సిబ్బంది పాల్గొన్నారు.

కళ్యాణ మహోత్సవ కార్యక్రమానికి భక్తులు తరలిరావాలి

లక్కిరెడ్డిపల్లె,; డిసెంబర్ 30, ప్రభాతవార్త

మండలంలోని బియ్యరగుడి గ్రామం కాపు పల్లె సమీపంలో వెలసిన శ్రీ శ్రీ ఓబులేశ్వర స్వామి దేవాలయం నందు నూతన సంవత్సరం సందర్భంగా శ్రీ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి కళ్యాణ మహోత్సవమును ఆలయ కమిటీ నిర్వాహకులు, గ్రామస్తులు అంగరంగ వైభవంగా నిర్వహించ తలపెట్టినట్లు తెలిపారు. జనవరి ఒకటో తారీఖున ఉదయం స్వామివారికి కళ్యాణ మహోత్సను నిర్వహించనున్నట్లు నిర్వాహకులు వేంపల్లి చైతన్య స్కూల్ కరస్పాండెంట్ చక్రపాని రెడ్డి తెలియజేశారు. ప్రతి ఒక్కరూ పాల్గొని కళ్యాణ మహోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన తెలిపారు.

ఆంక్షలు అతిక్రమిస్తే చర్యలు తప్పవు

ప్రొద్దుటూరు డిసెంబర్ 30 ప్రభాతవార్త

పట్టణంలో నూతన ఆంగ్ల సంవత్సర వేడుకలలో పోలీసు శాఖ విధించిన ఆంక్షలు అతిక్రమిస్తే చర్యలు తప్పవని డి.ఎస్.పి భక్తవత్సలం హెచ్చరించారు. ఈ సందర్భంగా సోమవారం ఆయన పత్రికా ప్రకటన విడుదల చేశారు. ప్రస్తుతము సెక్షన్ 30 పోలీస్ ఆక్ట్ అమలులో ఉన్నదని పోలీసు నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవన్నారు. ఎలాంటి సంఘటనలకు పాల్పడకుండా న్యూ ఇయర్ వేడుకలు సంతోషంతో జరుపుకోవాలని కోరారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు డిసెంబర్ 31 రాత్రి విధించే ఆంక్షలు గురించి వివరించారు. బహిరంగ ప్రదేశాల మద్యం సేవించడం, మద్యం తాగి మరియు సైలెన్సర్ తీసివేసి శబ్దాలు చేసుకొంటూ బైక్స్ నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. రాత్రి 10 గంటల తరువాత పోలీసులు వాహనాల తనిఖీ మరియు డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు బ్రీత్ అనలైజర్ ద్వారా పరీక్షలు నిర్వహిస్తామని తెలిపారు. అత్యవసరమైతేనే బయటకు రావాలని మరియు మద్యం త్రాగి వాహనాలను నడపరాదని సూచించారు. శాంతిభద్రతల సమస్య తలెత్తకుండా పెట్రోలింగ్ ముమ్మరం చేస్తామని, ప్రత్యేక పోలీసు బృందాలను ఏర్పాటు చేస్తామని మొదలగు అన్నిర కాల ముందస్తు చర్యలను తీసుకుంటున్నామని, పై నిభందనలు పాటిస్తూ పోలీసులకు ప్రజలు సహకరించాలని ఆయన తెలిపారు.

మద్యం తాగి వాహనాలను నడుపరాదు

ఒంటిమిట్టడిసెంబర్30ప్రభాతవార్త:

డిసెంబర్31వతేదీన రాత్రి మద్యం తాగి వాహనాలు నడుపరాదని ఒంటిమిట్ట సిఐ బాబు తెలిపారు.జిల్లా ఎస్పి ఆదేశాల మేరకు 31 నతేదీన నూతన సంవత్సర వేడుకల సంబందించి పలు సూచనలు పాటించాలన్నారు. కడప డివిజన్లో పరిదిలో30 పోలీస్ ఆక్టు ఆమలులో వుందన్నారు. డిసెంబర్31 వతేదీరా త్రి 10 గంటలనుంచి ఉదయ ం 5 గంటలవరకు ప్రతి పోలీస్స్టే షన్ ఆద్వర్యంలో ఆన్ని ప్రదాన కూడళ్ళ లో డ్రంక్ఆండ్ డ్రైవ్ మరియు వా హన తనీఖీలు చేయబడున్నరు.మద్యంతాగి వాహనాలు నడిపితే మెటార్ వాహనాల చట్టం 185 ప్రకారం నేరం దానికి 10 వేల రూపాయులు జరిమా నా లేక 6నెలలు జైలు శిక్ష వుంటుందన్నారు. డ్రైవింగ్ లైసెన్స్3 నెలలు లేదా ఆంత కంటే ఎక్కవ కాలం పాటు లేదా శాశ్వతంగా సస్పెండ్ చేయబడుతుందా న్నరు. మైనర్లు వాహనాన్ని నడుపకుడదని వాహన యజమానులపై చట్ట పర మైన చర్యలు తీసుకోనబడున్నరునూతన సంవత్సరం సందర్భంగా పోలీసు శాఖ తరుపున తల్లిదండ్రులకు విన్నపంతమ పిల్లలు ఎక్కడికి పోతున్నరు.ఏం చేస్తున్నరు ఆనే విషయాలపై తప్పనిసరిగా నిఘూ పెట్టవలసినది ఆయన తెలిపారు.

అమిత్ షాను మంత్రి పదవి నుంచి తొలగించాలి

బ్రహ్మంగారి మఠం, డిసెంబర్ 30,ప్రభాతవార్త:

రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర అమిత్షాను తక్షణమే కేంద్ర మంత్రివర్గం నుండి భర్తరఫ్ చేయాలని రాష్ట్ర వ్యాప్తంగా వామపక్షాలు నిరసనలకు పిలుపునిచ్చాయి. మండల కేంద్రంలోని ఐదు రోడ్ల కూడలిలో సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపియం మండల కార్యదర్శి గండి సునీల్ కుమార్ మాట్లాడుతూ మనువాద మతోన్మాద కేంద్ర హోం శాఖా మంత్రి అమిత్ షా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ని పార్లమెంటులో ఎగతాళి చేసి అహంకారంగా మాట్లాడటం దుర్మార్గమైన దారుణమైన అహంకార చర్య అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు రవణమ్మ, ప్రసాద్, హరి, కార్యకర్తలు చిన్నప్ప, గురు, శీను, వెంకటేష్, రామ్మోహన్, గురయ్య, మునయ్య తదితరులు పాల్గొన్నారు.

నేడు వాల్మీకిపురంలో రెవెన్యూ సదస్సు

వాల్మీకిపురం, డిసెంబర్ 30 ప్రభాతవార్త ఃి

స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో నేడు మంగళవారం ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు రెవెన్యూ సదస్సు నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ పామిలేటి సోమవారం ఒక ప్రకటణలో తెలిపారు ఈ సదస్సుకు రెవెన్యూ అధికారులతో పాటు, వివిధ శాఖల అధికారులు హాజరౌతారన్నారు. భూ సంబంధిత సమస్యల పరిష్కారమే లక్ష్యంగా రెవెన్యూ సదస్సులను ప్రభుత్వం నిర్వహిస్తోందని, భూ సమస్యలను ఉన్న రైతులు సదస్సుకు హాజరై అధికారులకు చెప్పుకోవచ్చునన్నారు పరిష్కారమయ్యే భూ సంబంధిత సమస్యలను సదస్సు ద్వారా పరిష్కరించడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని వాల్మీకిపురం రెవెన్యూ గ్రామ పరిధిలోని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

పెద్దబండకు దారి చూపించండి

వాల్మీకిపురం, డిసెంబర్ 30 ప్రభాతవార్త ఃి

మాకు ఉన్న రోడ్డు సమస్యను పరిష్కరించాలని కోరుతూ అయ్యవారిపల్లె గ్రామస్థులు, రైతులు సోమవారం స్థానిక తహసీల్దార్ పామిలేటిని కలిసి వినతిపత్రం అందించారు. మండలంలోని అయ్యవారిపల్లె పంచాయతీ పరిధిలోని పెద్ద బండకు పూర్వం నుంచి దారి ఉందని, ప్రస్తుతం కొంత మంది వ్యక్తులు ఈ దారిలో రైతులను వెళ్లనీయకుండా నిత్యం ఆటంకం కలిగిస్తున్నారని రైతులు వాపోయారు. ఈ పెద్దబండ ప్రాంతానికి గ్రామస్థులతో పాటు చాలా మంది రైతులు నిత్యం ఈ దారిలో వెళ్తారని, ప్రస్తుతం తమకు ఇబ్బందులు కలిగిస్తున్నారని రైతులు వాపోయారు. తక్షణమే రెవెన్యూ అధికారులు పరిశీలించి మాకు రోడ్డు సమస్యను పరిష్కరించాలని రైతులు కోరారు స్పందించిన తహసీల్దార్ త్వరలోనే రెవెన్యూ అధికారులు రోడ్డు సమస్యను పరిశీలించి రైతులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఫిర్యాదు చేసిన వారిలో రైతులు గోవిందు, మల్లయ్య, నాగమల్లేశ్వరరావు, వెంకట్రమణ, రెడ్డెప్ప, నరసింహారెడ్డి, కె.రెడ్డెప్ప, మల్లయ్య, ఆదినారాయణ, శివశంకర్, శివయ్య గ్రామస్థులు ఉన్నారు.

సివిల్‌రైట్స్‌డే సమావేశం

కలకడ డిసెంబర్ 30 ప్రభాతవార్త ఃి

మండలంలోని ఏనుగొండ పాల్యం గ్రామంలో బండమీద పల్లి ఎస్సీ కాలనీలో తహసిల్దార్ ఫణి కుమార్ అధ్యక్షతన సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో తహసిల్దార్ ఫణి కుమార్, ఎంపీడీవో రహీంలు మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ ప్రజలకు చట్టాలపై అవగాహన కల్పించి గ్రామంలో ఉన్న అసమానతలను, వివక్షతను తొలగించాలన్న ఉద్దేశంతో నేడు ఈ ప్రాంతంలో ఈ సమావేశం నిర్వహించడం జరిగిందని కావున చట్టం ముందు అందరూ సమానమేనని ఎస్సీ, ఎస్టీ ప్రజలను ఎవరైనా ఇబ్బందులకు గురి చేస్తే వారు ఎంతటి వారైనా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. అనంతరం జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు పాలకుంట శ్రీనివాసులు మాట్లాడుతూ జస్టిస్ పున్నయ్య కమిషన్ సిఫారసు మేరకు ప్రతి నెల చివరి వారంలో సివిల్ రైట్స్ డే జరపాలని కమిషన్ చెబుతుందని కావున సంబంధిత మండల స్థాయి అధికారులు అట్రాసిటీ నివారణ కొరకు కృషి చేయాలని, బండమీదపల్లి ఎస్సీ కాలనీ వాసులకు స్మశాన వాటికకు స్థలం కేటాయించాలని, ఈ గ్రామంలో ఎస్సీ ప్రజలు వ్యవసాయ భూములకు వెళ్లాలంటే కొంతమంది అగ్రవర్ణాల వారు దారి ఇవ్వకుండా అడ్డుకుంటున్నారని దారి సౌకర్యం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు బండ కింద మనోహర్, స త్యాల రామకృష్ణ, పంచాయతీరాజ్ ఏఈ సాగర్, హెడ్ కానిస్టేబుల్ నాగరాజు, వీఆర్వో రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పనులలో నాణ్యతను పాటించాలి

ఒంటిమిట్ట డిసెంబర్30 ప్రభాతవార్త:

ఒంటిమిట్ట కోదండరామస్వామి ఆలయానికి సంబంచిందిన పనులలో నాణ్యత పాటించాలని టిటిడి జెఈవో వీరబ్రహ్మం తెలిపారు. సోమవారం ఆయన ఒంటిమిట్టలో జరుగుతున్న పలు అభివృద్ధి పనులను పరిశీలించారు. ముందుగా పారిపలన భవనంలో ఆదికారులతో సమీక్ష నిర్వహించారు. వచ్చే ఏడాది ఏప్రిల్లో జరగనున్న కోదండరాముని బ్రహ్మత్సవాల ఏర్పాట్ల లపై ఆదికారులతో చర్చించారు. వచ్చే ఏడాది ఉత్సవాలను ఈ ఏడాది కంటే ఘనంగా నిర్వహించాలని తెలిపారు. ఇందుకు సంబందించి ఆదికారులు ప్లాన్ తయారు చేయలన్నారు. ఉత్సవాలకు వచ్చే భక్తులకు ఎలంటి ఇబ్బందులు కలుగకుండా ఎలాంటి చర్యలు తీసుకోవాలో ఆదికారులు గుర్తించాలన్నరు. వేసవికాలంలో భక్తులు సేదదీర వచ్చున్నారు. కావున వీలైన చెట్లను ఎక్కుగా నాటాలన్నారు. ఈ కార్యక్రమంలో టిటిడి ఆదికారులు తదితరులుపాల్గోన్నారు.

భక్తుల సమస్యలను టిటిడి జెఈవో దృష్టికి

ఒంటిమిట్ట కోదండరాముని దర్శనానికి వచ్చే భక్తుల సమస్యలను టిటిడి జెఈవో వీర బ్రహ్మంకు మండల టిడిపి ప్రదాన కార్యదర్శి బొబ్బిలిరాయుడు తెలియజేశారు సోమవారం టిటిడి జెఈవో వీరబ్రహ్మం ఒంటిమిట్టకు విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయనను బొబ్బిలిరాయుడు, ఒంటిమిట్ట చెరువు సంఘం అద్యక్షుడు పాటూరి గంగిరెడ్డి, మండల టిడిపి నాయకులు రఘురాంరెడ్డిలు కలిశారు. ఈ సందర్భంగా పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకోచ్చారు. ఇందుకు ఆయన సానుకూలంగా స్వందించారని వారు తెలిపారు.

మండల స్థాయి సైన్స్ ఫెయిర్ విజేతలు

సుండుపల్లి, డిసెంబర్ 30, ప్రభాతవార్త:

మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల టి సుండుపల్లి నందు సోమవారం మండల స్థాయి సైన్స్ ఫెయిర్ ఎంతో ఉత్సాహంగా జరిగినది. ఈ సైన్స్ ఫెయిర్ నందు దాదాపు మండలంలోని అన్ని ఉన్నత పాఠశాలల నుంచి విద్యార్థులు తమ ఎగ్జిబిట్స్ తీసుకొని వచ్చారు న్యాయ నిర్నేతలు అన్నిటినీ క్షుణ్ణంగా పరిశీలించి వ్యక్తిగత విభాగంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల టి సుండుపల్లి, గ్రూప్ విభాగంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మడితాడు ఉర్దూ, టీచర్ విభాగంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రాయవరం విజేతలుగా నిలిచి జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యారు పాఠశాల ప్రధానోపాధ్యాయులు జయన్న మాట్లాడుతూ జిల్లాస్థాయి పోటీల్లో చక్కగా రాణించి మండలానికి మంచి పేరు తేవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జయన్నతోపాటు ఎంఈఓ 1 వెంకటేష్ నాయక్ ఎంఈఓ 2 రవీంద్ర నాయక్ వివిధ పాఠశాల నుంచి వచ్చిన ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాఠశాల సిబ్బంది మొదలగువారు పాల్గొన్నారు.

దారి సమస్య పరిష్కరించాలని తహసిల్దార్‌కు వినతి

పీలేరు, డిసెంబర్ 30 ప్రభాతవార్త ఃి

మండలంలోని వేపుల బయలు పంచాయితీ రెడ్డివారిపల్లె గ్రామస్తులు దారి సమస్య పరిష్కరించాలని సోమవారం తహసిల్దార్ భీమేశ్వరరావుకు వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా రెడ్డివారిపల్లి నుంచి పొలాల్లోకి వెళ్లే దారి సర్వే నంబర్ 13 16 బార్ 11 డీకేటి భూముల్లో దారి లో వ్యవసాయ పొలాలకు వెళ్లేవాళ్లం కొంతమంది వ్యక్తులు దానిని బ్లాక్ చేశారు కావున దానిని సర్వే చేసి మాకు దారి కల్పించాలని గ్రామస్తులు కోరారు. ఈ కార్యక్రమంలో పి రత్నశేఖర్ రెడ్డి సుబ్రహ్మణ్యం నారాయణరెడ్డి రవి తదితర గ్రామస్తులు పాల్గొన్నారు.

డీలర్ల నియామకం కోసం ఇంటర్వ్యూ

సుండుపల్లె, డిసెంబర్ 30,ప్రభాతవార్త:

డీలర్ల నియామకం కోసం రాత పరీక్షల్లో పాల్గొని ఉత్తీర్ణులైన వారు ఈనెల 31 మంగళవారం రాజంపేట సబ్‌కలెక్టర్ కార్యాలయంలో జరిగే ఇంటర్వ్యూలకు హాజరుకావాలని తాసిల్దారు దైవాదినం ఒక ప్రకటనలో తెలిపారు. రాజంపేట సబ్ కలెక్టర్ వైఖోమ్ నిదియా దేవి ఆధ్వర్యంలో ఈ ఇంటర్వ్యూలు జరుగుతాయని తెలిపారు. తమ ఒరిజినల్ సర్టిఫికెట్లు తీసుకువెళ్లాలని తెలిపారు. సెలెక్ట్ అయిన వారికి శాశ్వత డీలర్లుగా నియమించడం జరుగుతుందన్నారు.

భూములు, కోళ్ల పెంపకంపై రైతులకు శిక్షణ

కలికిరి, డిసెంబరు 30, ప్రభాతవార్త:

కలికిరి కృషి విజ్ఞాన కేంద్రంలో సోమవారం పశువులు, కోళ్లపెంపకంపై రైతులకు శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా కృషి విజ్ఞాన కేంద్రం సమన్వయకర్త డా.మంజుల మాట్లాడుతూ జిల్లాలో దాదాపు ప్రతి రైతు వ్యవసాయ, పాడి సంపద కలిగి ఉండడం సంతోషకరమన్నారు. శాస్త్రవేత్త నవీన మాట్లాడుతూ పాడి, కోళ్ల పెంపకంలో శాస్త్రీయ పద్ధతులు పాటించడం వల్ల వ్యాధి వృద్ధి తగ్గింగి అధిక లాభాలు సాధించవచ్చన్నారు. అనంతరం గ్రామ కోళ్లు, టార్పాలిన్ పట్టలు, డ్రమ్ములు, సీకర్స్ తదితర వ్యవసాయంలో ఉపయోగించే వస్తువులను ఎస్సీ ఉపప్రణాళిక కింద రైతులకు మంజుల అందజేశారు. ఈ సందర్భంగా సమన్వయకర్త డా.మంజుల మాట్లాడుతూ ఇప్పటికే కృషి విజ్ఞాన కేంద్రం ద్వారా రైతులకు ఉపయోగపడే ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసినట్లు పేర్కొన్నారు.

అభివృద్ధి పనులు వేగవంతం

కలికిరి, డిసెంబరు 30, ప్రభాతవార్త:

కలికిరి కృషి విజ్ఞాన కేంద్రం సమన్వయ కర్త డా.మంజుల ఆధ్వర్యంలో అభివృద్ధి పనులు ముమ్మరంగా జరుగుతున్నాయి ఆచార్య ఎన్.జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం నుంచి సివిల్ వర్క్స్ చేసేందుకు నిధులు మంజూరు చేయడం జరిగింది. వీటితో కృషివిజ్ఞాన కేంద్రం ఆవరణలో నూతన బోరు వేయడం జరిగింది. నీరు పుష్కలంగా నీరు పడడంతో సంతోషం వ్యక్తం చేశారు. క్రాస్, ఇంటర్నల్ డోర్ సంప్ తదితర పనులు జరుగుతున్నాయి. గతంలో కృషి విజ్ఞాన కేంద్రంలో బోరు లేకపోవడం, నీటి కొరత ఉండడంతో వేరుశనగ, కంది, అపరాలు, ఆముదం వంటి మెట్ట పంటలు మాత్రమే వేసేవారన్నారు. ప్రస్తుతం బోరులో మంచినీరు పుష్కలంగా రావడంతో వరి, పశుగ్రాసం తదితర పంటలకు సంబంధించి క్షేత్ర పరిశీలనకు సంసిద్ధమవుతున్నట్లు సమన్వయకర్త డా.మంజుల పేర్కొన్నారు. కృషి విజ్ఞాన కేంద్రంలో అభివృద్ధి పనులకు బసీఏఆర్ నిధులు మంజూరు చేయడంతో వారికి డా.మంజుల, శాస్త్రవేత్తలు కృతజ్ఞతలు తెలిపారు.

డిప్యూటీ సీఎం ఆదేశాలతో

కదిలిన యంత్రాంగం

గాలివీడు, డిసెంబర్ 30(ప్రభాతవార్త):

డిప్యూటీ సీఎం కొణిదెల పవన్‌కళ్యాణ్ ఆదేశాల మేరకు ఆర్ అండ్ బీలో నివాసాలు కోల్పోయిన బాధితులతో సోమవారం అధికారులు చర్చలు జరిపారు. పట్టణంలోని గేటు నాలుగు రోడ్ల కూడలి సర్వే నెంబర్ 2266 ఆర్ అండ్ బీ స్థలంలో ఆక్రమణల తొలగింపులో నివాసాలు కోల్పోయిన బాధితులు ఇటీవల గాలివీడు పర్యటకు వచ్చిన డిప్యూటీ సంఎను కలిసి న్యాయం చేయాలని వినతిపత్రం సమర్పించారు. అందుకు స్పందించిన ఆయన బాధితులకు న్యాయం జరిగేలా ప్రత్యామ్నాయం ఆలోచించాల్సిందిగా అధికారులను ఆదేశించారు. ఇదే విషయమై సోమవారం గాలివీడులోని స్థానిక రెవెన్యూ కార్యాలయంలో బాధితులతో సమావేశమైన ఆర్డీఓ శ్రీనివాసులు బాధితులతో చర్చలు జరిపారు. ఆక్రమనలు తొలగించాల్సి వస్తే 1.80 ఎకరాలలో ఉన్న మొత్తం స్థలాన్ని ఖాళీ చేయించాలని, అలా కాకుండా నిరుపేదలమైన తమ నివాసాలు మాత్రమే తొలగించడం అన్యాయం అంటూ బాధితులు ఆర్డీఓ ముందు వాపోయారు. ఈ విషయంపై ఆర్డీఓ స్పందిస్తూ నిబంధనల మేరకు ఆర్ అండ్ బీ స్థలంలో ఆక్రమనలు ప్రోత్సహించలేమని, అవసరమైతే కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి బాధితులకు ప్రత్యామ్నాయం దిశగా ఆలోచన చేస్తామన్నారు.

పవన్‌కళ్యాణ్‌ను విమర్శించేస్థాయి మిథున్‌రెడ్డికి లేదు

మదనపల్లెక్రైం, డిసెంబర్ 30 ప్రభాతవార్త :

రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, పంచాయితీరాజ్‌శాఖమంత్రి పవన్‌కళ్యాణ్‌ను విమర్శించేస్థాయి రాజంపేట ఎంపి పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డికి లేదని జనసేన రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మైఫోర్స్ మహేష్ అన్నారు. సోమవారం మదనపల్లె ప్రెస్‌క్లబ్‌లో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ కులరాజకీయాలతో రాజకీయం చేస్తున్న ఎంపి మిథున్‌రెడ్డి, పవన్‌కళ్యాణ్ కులరాజకీయం చేస్తున్నారని విమర్శించటం హాస్యాస్పదంగా వుందన్నారు. ఒకఅధికారిపై వైసిపినాయకులు దాడి చేస్తే ఖండించటం మాని, రౌడీలకు మద్దతుగా మాట్

విద్యార్థులు శాస్త్ర , సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలి

లకిరెడ్డిపల్లి: డిసెంబర్ 30, ప్రభాతవార్త

విద్యార్థులు చిన్న వయసు నుంచి శాస్త్ర, సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొం దించుకోవాలని ఎం ఈ ఓ చక్రేనాయక్ పేర్కొన్నారు. సోమవారం స్థానిక ఏపీ మోడల్ స్కూల్లో మండల స్థాయి సైన్స్ ఫెయిర్ నిర్వహించారు. సైన్స్ పేరు ను ఎంఈఓ ప్రారంభించారు. ఈ సైన్స్ ఫెయిర్లో మండలంలోని జాండ్రపల్లి పర్వతరెడ్డిగారి పల్లి జడ్పీ బాలుర బాలికల కస్తూర్బా గురుకుల పాఠశాల ఏపీ మోడల్ స్కూల్ 8 9 10 తరగతి విద్యార్థులు సైన్స్ ఫెయిర్ లో పాల్గొన్నారు విద్యార్థులు తమ తమ పరిజ్ఞానంతో కొన్ని ప్రాజెక్టులు తయారు చేశారు అం దులో జాండ్రపల్లె జడ్పీ హైస్కూల్ విద్యార్థులు మాజీయ గ్రూపు వ్యక్తిగత విభాగము ట్రాఫిక్ నియంత్రణ వినియోగాల గురించి ప్రాజెక్టు నిర్వహించారు అలాగే పర్వతరెడ్డి గారి పల్లి జడ్పీ హైస్కూల్ విద్యార్థులు వేణు వేణుగోపాల్ గ్రూప్ ప్రాజెక్టు నిర్వహించారు ఇందులో కాలుష్య నివారణ సంబంధించి కార్బ న్ ఫ్యూరిఫికేషన్ స్టీమ్ పవర్ పరిశ్రమలు ఎలా వినియోగం అన్న విషయాలపై ప్రాజెక్టు తయారు చేశారు. ఉపాధ్యాయ విభాగంలో సోలార్ విద్యుత్తు సెల్ ఫోన్ లకు వినియోగించే విధానంపై ఉపాధ్యాయుడు వెంకటేశ్వర్లు ప్రాజెక్టు త యారు చేశారు మండల స్థాయిలో ఎంపికైన విద్యార్థులను 31వ తేదీన కడప బాలికల పాఠశాల డైట్ లో సైన్స్ ఫెయిర్ జరుగుతుందని జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్లో పాల్గొనాలని విద్యార్థులు ఎంఈఓ చెక్రేనాయక్ తెలిపారు. విద్యార్థు లు తమ ప్రతిభను ఘనపరిచి గొప్ప శాస్త్ర సాంకేతిక శాస్త్రవేత్తలుగా ఎదగాలని ఆయన విద్యార్థులకు సూచించారు ఈ కార్యక్రమంలో ఏపీ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ కోమటిరెడ్డి శివశంకర్ రెడ్డి ఫిజిక్స్ అధ్యాపకులు నిత్యపూజయ్య వెంకటేశ్వర్లు సుజాతమ్మ నాగయ్య అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు వి ద్యార్థులు పాల్గొన్నారు.

నాణ్యతే ప్రామాణికంగా పిజిఆర్ఎస్ సమస్యలను పరిష్కరించాలి

రాయచోటి డిసెంబరు 30ప్రభాతవార్త

నాణ్యతే ప్రామాణికంగా పిజిఆర్ఎస్ సమస్యలను వేగవంతంగా పరిష్కరిం చాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి అధికారులను ఆదేశించారు. సోమవా రం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ సమావేశ హాలు నందు ప్రజా సమస్యల పరి ష్కార వేదిక కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తో పా టు డిఆర్వో కె. మధుసూదన్ రావు, ఎస్డిసి రామసుబ్బయ్య ప్రజల నుండి ఫి ర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ ప్రజల సమ స్యల పరిష్కారంలో నాణ్యతే ప్రామాణికం కావాలి. అర్జీదారుల సమస్యలను అత్యంత నాణ్యతగా పరిష్కరించినప్పుడే ప్రజలకు మనపై విశ్వాసం కలుగు తుందన్నారు. ఈ సందర్భంగా దరఖాస్తులు ఎన్ని వచ్చాయి, ఎప్పుడు వచ్చా యి, ఫీల్డ్కు వెళ్ళారా, విచారణ చేశారా, నోటీసులు ఏమైనా ఇచ్చారా, తదుపరి ఎలాంటి చర్యలు తీసుకున్నారన్న అంశాలలో అధికారులతో కలెక్టరు సమీక్షిం చారు. బియాండ్ ఎస్ఎల్పి పరిధిలోకి ఎట్టి పరిస్థితుల్లో అర్జీలు వెళ్లకుండా ఎ ప్పటికప్పుడు తగిన చర్యలు తీసుకొని పరిష్కరించాలని సూచించారు. రెవెన్యూ శాఖకు సంబంధించి జిల్లా వ్యాప్తంగా వచ్చిన దరఖాస్తులను ఆయా మండల తాసిల్దారులు, డివిజన్ స్థాయిలో ఆర్డిఓలు ప్రాధాన్యతగా పరిష్కరించాలన్నా రు. ముఖ్యంగా ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి అందిన దరఖాస్తులను అ త్యంత ప్రాధాన్యతగా పరిష్కరించాలన్నారు. అనంతరం ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు.

రాజీనామాలు చేసి ప్రజాక్షేత్రంలో గెలిచిరండి

తంబళ్లపల్లె, డిసెంబరు 30, ప్రభాతవార్త:

తంబళ్లపల్లె మండల కేంద్రంలో సోమవారం తంబళ్లపల్లె ఇన్ఛార్జి జయచం ద్రారెడ్డి సూచనలతో తంబళ్లపల్లె సమన్వయకర్త సీడ్ మల్లికార్జున నాయుడు ఆధ్వర్యంలో ఎన్నడూ లేని విధంగా వందలాది తెదేపా నాయకులు, కార్యకర్త లు, ఎంపీడీవో కార్యాలయం వద్ద కదం తొక్కారు. ఉదయం జరగాల్సిన మం డల సర్వసభ్య సమావేశం అడ్డుకోవడానికి టీడీపీ శ్రేణులు తిష్ట వేశారు. తొలు త ఎంపీడీవో ఉపేందర్రెడ్డి అధికారులు సర్వసభ్య సమావేశం గదిలో 12 గం టల వరకు వేచి చూసినా ఎంపీటీసీలు రాక కోరం లేకపోవడంతో సభను తా త్కాలికంగా వాయిదా వేస్తున్నట్లు చెప్పారు. కార్యాలయం ఎదుటే ఉదయం 8 గంటల నుంచి ఆవరణం తెదేపా కార్యకర్తలు జెండాలతో దొడ్డిదారి ఎంపీటీసీలు గో బ్యాక్ నినాదాలతో హోరెత్తించారు. కార్యాలయం పసుపు మయంగా మా రింది. ఈ సందర్భంగా తంబళ్లపల్లె సమయన్వయకర్త సీడ్ మల్లికార్జున నాయు డు మాట్లాడుతూ గత వైకాపా నాయకులు ప్రజాస్వామ్యాన్ని తుంగలో తొక్కి ఎంపీటీసీ ఎన్నికల్లో దౌర్జన్యంగా ప్రత్యర్థులను భయభ్రాంతులను చేసి ఏకగ్రీ వం చేసుకున్నారని దమ్ముంటే ఎంపీటీసీలు రాజీనామా చేసి తిరిగి ప్రజాక్షేత్రం లో ప్రజల ఓట్లతో గెలిచి సమావేశానికి రావాలని బహిరంగ సవాల్ విసిరారు. కాదని సమావేశానికి రావాలని చూస్తే ప్రజాగ్రహానికి గురికాక తప్పదని సమావేశాన్ని అడ్డుకొని తీరుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు రెడ్డప్పరెడ్డి, కురబలకోట అధ్యక్షుడు వై.జి.నూరి, మహిళా నాయకు రాలు సిద్దమ్మ, బీసీ సెల్ అధికార ప్రతినిధి తులసీధర్నాయుడు, రాష్ట్ర అధికా ర ప్రతినిధి గుత్తికొండ త్యాగరాజు, పెద్దేరు ప్రాజెక్టు ఛైర్మన్ కొటాల శివకు మార్, చెరువు సంఘాల ఉపాధ్యక్షుడు ఆదిరెడ్డి, తుమ్మచెట్లపల్లి సూరి, కన్నెమ డుగు బాబు, సోమశేఖర్, జైపాల్ నాయుడు, గోపిదిన్నె చంద్ర, పురుషోత్తం, శివరాం, నరసింహులు, వీరాంజనేయులు, మ్యూజికల్ శివ, భాస్కర్, జగ దీష్, పెద్ద వీరభద్ర, బీజేపీ నాయకులు రాఘవరెడ్డి, లక్ష్మయ్య, రామిగానిపల్లి శంకర్రెడ్డి, ముద్దలదొడ్డి శంకర్రెడ్డి, మదన్మోహన్రెడ్డి, జనసేన నాయకుడు ఎద్దుల నరసింహులు, రాజారెడ్డి, వందలాది కూటమి నాయకులు పాల్గొ న్నారు. ఈ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పో లీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

ప్రజా సమస్యల పరిష్కారం కోసమే రెవెన్యూ సదస్సులు

బద్వేలు, డిసెంబరు 30, ప్రభాతవార్త :

ప్రజా సమస్యలను తక్షణమే పరిష్కరించేందుకు ప్రభుత్వం రెవెన్యూ సదస్సులను ఏర్పాటు చేస్తుం దని వీటిని సద్వినియోగం చేసుకోవాలని టీడీపీ సమన్వయకర్త రితేష్రెడ్డి అన్నారు. సోమవారం బి.కోడూరు మండలం, పాయలకుంట్ల, బద్వేలు మండలం తిరువెంగళాపురం గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించగా వాటికి ముఖ్య అతిథిగా రితేష్రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో అనేక సమస్యలు ఉత్పన్నమయ్యాయని, ప్రజలు ఎక్కడికి వెళ్లినా అధి కారులు సమస్యలు పరిష్కరించలేని స్థితిలో ఉన్న నేపథ్యంలో కూటమి ప్రభుత్వం అదికారంలోకి వ చ్చిన వెంటనే సమస్యలను పరిష్కరించేందుకు రెవె న్యూ సదస్సులను 45 రోజులు ఏర్పాటు చేసి ప్రజ ల వద్దకే అధికారులు వెళ్లి పరిష్కరించాలని ముఖ్య మంత్రి ఆదేశించారన్నారు. ఇప్పటికే ఈ సదస్సుల లో అనేక సమస్యలు అధికారుల దృష్టికి వచ్చాయని వాటన్నింటిని పరిష్కరిస్తుండడంతో ప్రజలు సం తోషంగా ఉన్నారన్నారు. అధికంగా భూ సమస్యలు వచ్చాయని, ఎప్పటికప్పుడు ఆ సమస్యలు పరిష్క రించేందుకు అధికారులు ప్రత్యేక ప్రణాళికతో ముం దుకు వెళుతున్నారన్నారు. ముఖ్యంగా వైసీపీ హ యాంలో ప్రజలు అనేక కష్టాలు పడ్డారని, ఏ సమ స్య పరిష్కారం కాక, ఎవరికీ చెప్పుకోవాలో తెలి యక సంవత్సరాల కొద్ది సమస్యలు తిష్టవేసి ఉండ డంతో ఈ రోజు వాటికి పరిష్కారం దొరికిందన్నా రు. చంద్రబాబునాయుడు ఒక విజన్తో ప్రజల ముందుకు వస్తున్నారని వాటిలో ఉన్న ఉద్దేశం ప్రజ లకు వివరించేందుకే అనేక కార్యక్రమాలతో రాబో యే రోజులలో ప్రభుత్వం ప్రజల వద్దకు వస్తుంద న్నారు. అనంతరం ఎల్ఎస్పీ డ్యాం చైర్మన్ ఈగ వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ రైతులు నీటిని వృ ధా చేయకుండా సద్వినియోగం చేసుకోవాలన్నారు. కొంతమంది చెరువులను, నీటి కాలువలను ఆక్ర మించడం వలన రైతులు అనేక ఇబ్బందులకు గుర వుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో చంద్ర మోహన్, బద్వేలు తహశీల్దారు ఉదయ భాస్కర్రా జు, బీజేపీ నాయకులు రోశన్న, ఎల్ఎస్పీ డ్యాం చై ర్మన్ ఈగ వెంకటరమణారెడ్డి, పెద్దతూము చైర్మన్ సుబ్బారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఎల్ఎస్పీ డ్యాం చైర్మన్కు ఘనసన్మానం:

రెవెన్యూ సదస్సులో ఎల్ఎస్పీ డ్యాం చైర్మన్ ఈ గ వెంకటరమణారెడ్డిని, బద్వేలు పెద్దతూము చైర్మ న్ సుబ్బారెడ్డి సన్మానించారు. జరిగిన నీటి సంఘం ఎన్నికలలో గెలుపొందిన వెం కటరమణారెడ్డిని ఆర్డీ వో, తహశీల్దారులు అభినం దించారు.

పల్లెల్లో పేదల పండగ నేడు

నిమ్మనపల్లె, డిసెంబర్ 30 ప్రభాతవార్త :

రాష్ట్ర ప్రభుత్వం ప్రయోగాత్మకంగా ప్రవేశపెట్టిన పల్లెలో పేదల పండగ నేడే ఎన్టిఆర్ భరోసా పిం చన్లకు సంబంధించి డిసెంబర్ పించన్లు ఒక్కరోజు ముందే లబ్దిదారులకు వారి ఇండ్లవద్దే ప్రజాప్రతినిధు లు సమక్షంలో గ్రామ సచివాలయ సిబ్బంది పంపిణీ చేయనున్నట్లు మండల ఎంపిడిఓ పరమేశ్వర్రెడ్డి సో మవారం తెలిపారు. ప్రతి లబ్దిదారుడు మొఖాల్లో ఆనందం కనపడడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబుచేస్తున్న కళలు నెరవేరాలన్నారు.

చౌకదుకాణ నియామకాల్లో న్యాయం చేయాలి

మదనపల్లె, డిసెంబర్ 30 ప్రభాతవార్త :

పట్టణ, రూరల్ చౌకదుకాణాల నియామకాల్లో న్యాయం చేయాలని పలువు రు సోమవారం సబ్కలెక్టర్ కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేశారు. పట్ట ణం, రూరల్లో ఉన్న చౌకదుకాణాల ఖాళీల భర్తీకి సంబంధించి మంగళవారం దరఖాస్తు చేసుకునే అభ్యర్థులకు రాతపరీక్ష నిర్వహించనున్నారు. అయితే చౌక దుకాణాల కోసం ధరఖాస్తు చేసుకొన్నవారికి రెవెన్యూ అధికారులు హాల్టికెట్లు ఇవ్వలేదని నాగమణి, జయమ్మ, పూలకుంట్ల హరి తదితరులు నిరసన వ్యక్తం చేశారు. సబ్కలెక్టర్ స్పందించి చౌకదుకాణాలకు ధరఖాస్తు చేసుకొన్న వారికి న్యాయం చేయాలని కోరారు. అర్హులైన వారికే చౌకదుకాణాలు కేటాయించాలని కోరారు.

విద్యుత్చార్జీలు పెంచడం వైఎస్ఆర్ పార్టీ పనే

నిమ్మనపల్లె, డిసెంబర్ 30 ప్రభాతవార్త :

రాష్ట్రంలో విద్యుత్ చార్జీలు పెంచడం వైఎస్ఆర్ పార్టీ పనేనని మళ్ళీ కళ్ళబొల్లి మాటలతో జగన్ ప్రజల్లోకి రావాలనుకొంటున్నారని, ఇలాంటి మా టలు ఏమాత్రం ప్రజలు నమ్మే ఆలోచనలో లేరని టిడిపి మండల అధ్యక్షులు రమణ అన్నారు. సోమవారం స్థానిక బస్టాండు ప్రాంతంలో అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాల వేసి అనంతరం విద్యుత్చార్జీలపై సభ నిర్వహించారు. కరెంటు చార్జీలను వైఎస్ పార్టీలోనే విఫరీతంగా పెంచి ఇప్పుడు దొంగే-దొంగ అనడం సరికాదని జిల్లా మాజీ కోఆప్షన్ సభ్యులు సుధాకర్రావు అన్నారు. వైకా పాలో 9సార్లు విద్యుత్ చార్జీలు పెంచి సామాన్యులపై భారం వేసిందని మాజీ ఎంపిపి అంగజాల మల్లికార్జున అన్నారు. మైనింగ్, ఇసుక, లిక్కర్ స్కామ్లో వైకాపా నాయకులు కూరుకుపోయారని పార్లమెంటు బిసి అధికార ప్రతినిధి లక్ష్మ న్న అన్నారు. చంద్రబాబు చేసే అభివృద్ధిని చూసి ఓర్వలేకనే లేనిపోని ఆరోపణ లుచేస్తున్నట్లు ఆసుపత్రి మాజీ ఛైర్మెన్ శ్రీపతి అన్నారు. ఈ కార్యక్రమంలో బాహుదా ఛైర్మెన్ దేవేంద్రరెడ్డి, మాజీ సర్పంచ్లు శ్రీరాములు, రమణ, నరేం ద్ర, రఫి, వండవంక చెరువు అధ్యక్షులు పుంగనూరు రెడ్డప్ప, బాహుదా టిసి మెంబర్ భాస్కర్రెడ్డి, చెండూ, నర్సరీ శంకర్, విజయ్, చినబాబు, షఫి, వడ్డెర సంఘం అధ్యక్షులు సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రాణ రక్షణకు శిరస్త్రాణం తప్పనిసరి

**పీలేరు డిసెంబర్ 30 ప్రభాతవార్త ఃఃః